
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు
CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 19 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 46/ పేజీలు : 8 / వెల : రూ.5/-



ఈ ఏరియాల్లోనే నీళ్ల కరువు ఎందుకు..?




### కృష్ణా ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి.. కేంద్రం నోటిఫికేషన్‌పై

# సుప్రీంలో విచారణ

- 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది
- మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు
- తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది
- ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది
- కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది
- స్టే ఇవ్వాలని తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ

**ఢిల్లీ :** కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది. ఈ మేరకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలని తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.



### ఏపీలో ప్రభుత్వ విభాగాలు, సంస్థల

# విద్యుత్ సర్‌ఛార్జి మాఫీ

- 2024 డిసెంబరు 31 నాటికి ప్రభుత్వం మొత్తం పెండింగ్ బకాయిలు రూ.12,169 కోట్లుగా ఉన్నట్టు ఈఆర్సీ వెల్లడి
- కరెంటు బకాయిలు రూ.9,010 కోట్ల మేర చెల్లింపుల ఆలస్యంపై విధించిన సర్‌ఛార్జి రూ.3,158 కోట్లు ఉన్నట్టు స్పష్టం
- 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కరెంటు బకాయిలు రూ.4,782 కోట్లుగా వెల్లడి
- ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ గడువు తేదీని పొడిగించొద్దని డిస్కమ్‌లకు సూచిస్తూ ఏపీ ఈఆర్సీ ఉత్తర్వులు

**రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాలు, సంస్థల విద్యుత్ సర్‌ఛార్జి మాఫీ చేస్తున్నట్టు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీ ఈఆర్‌సీ) ప్రకటించింది.**

**అమరావతి:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ విభాగాలు, సంస్థల విద్యుత్ సర్‌ఛార్జి మాఫీ చేస్తున్నట్టు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీ ఈఆర్‌సీ) ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు వన్‌టైమ్ సెటిల్ మెంట్ స్కీమ్ (ఓటీఎస్) కింద సర్‌ఛార్జి మాఫీ చేసేందుకు అనుమతిచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ విభాగాలు, సంస్థలన్నీ విద్యుత్ వినియోగం కింద రూ.3,176 కోట్ల మేర డిస్కమ్‌లకు బకాయి పడ్డాయి. బకాయిలపై విధించిన సర్‌ఛార్జిను మాఫీ చేయాలంటూ ప్రభుత్వం లేఖ రాసింది. 2024 డిసెంబరు 31 నాటికి ప్రభుత్వం మొత్తం పెండింగ్ బకాయిలు రూ.12,169 కోట్లుగా ఉన్నట్టు ఈఆర్సీ వెల్లడించింది. ఇందులో కరెంటు బకాయిలు రూ.9,010 కోట్ల ..2వ పేజీలో

### AI-సర్టిఫైడ్ ప్రొఫెషనల్, యువ మేధావి సిద్ధార్థ్ నంద్యాలను...

# అభినందించిన సీఎం చంద్రబాబు

**ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాకు చెందిన సిద్ధార్థ్ కుటుంబం అమెరికాలో స్థిరపడింది**

**14 ఏళ్ల సిద్ధార్థ్ ఒరాకిల్, ARM లచేత గుర్తింపు పొందిన AI నిపుణుడిగా పని చేస్తున్నాడు**

- గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లోని రోగులను సైతం పరీక్షించారు
- సిద్ధార్థ్ స్వయంగా స్మార్ట్‌ఫోన్ ఉపయోగించి ఆసుపత్రిలోని రోగులపై పరీక్షలు
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి సిద్ధార్థ్‌కు పూర్తి మద్దతు ఉంటుందని సీఎం హామీ
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా సిద్ధార్థ్ కు అభినందనలు తెలిపారు...
- ఇంత చిన్న వయస్సులో, అతను మనందరికీ ఒక ప్రేరణ
- ఆరోగ్య సంరక్షణ సాంకేతికత పట్ల అతని మక్కువను కొనసాగించాం



**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడిని ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన AI-సర్టిఫైడ్ ప్రొఫెషనల్, భారత సంతతికి చెందిన అమెరికన్ విద్యార్థి సిద్ధార్థ్ నంద్యాల కలుసుకున్నారు. కేవలం ఏడు సెకన్లలో గుండె జబ్బులను గుర్తించగల కృత్రిమ మేధస్సు ఆధారిత అప్లికేషన్ 'సిర్కాడియావి'ని సిద్ధార్థ్ అభివృద్ధి చేశాడు.**

2లో

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడిని ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన AI-సర్టిఫైడ్ ప్రొఫెషనల్, భారత సంతతికి చెందిన అమెరికన్ విద్యార్థి సిద్ధార్థ్ నంద్యాల కలుసుకున్నారు. కేవలం ఏడు సెకన్లలో గుండె జబ్బులను గుర్తించగల కృత్రిమ మేధస్సు ఆధారిత అప్లికేషన్ 'సిర్కాడియావి'ని సిద్ధార్థ్ అభివృద్ధి చేశాడు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాకు చెందిన సిద్ధార్థ్ కుటుంబం అమెరికాలో స్థిరపడింది. 14 ఏళ్ల సిద్ధార్థ్ ఒరాకిల్, ARM లచేత గుర్తింపు పొందిన AI నిపుణుడిగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలోనే హృదయ సంబంధ వ్యాధులను ముందస్తుగా గుర్తించడంలో విప్లవాత్మకంగా మార్చడానికి ఒక యాప్‌ను సిద్ధార్థ్ రూపొందించాడు. ఈ యాప్, స్మార్ట్‌ఫోన్ ఆధారిత గుండె ధ్వని రికార్డింగ్‌లను ఉపయోగిస్తుంది. 96 శాతానికి పైగా ఖచ్చితత్వ రేటును సాధించింది. దీనిని ఇప్పటికే యునైటెడ్ స్టేట్స్‌లో 15,000 మందికి పైగా రోగులు, భారతదేశంలో 700 మంది రోగులపై పరీక్షించారు. వీరిలో గుంటూరు ప్రభుత్వ జనరల్

### ఏపీలో విదేశీ యూనివర్సిటీల...

# క్యాంపస్‌లకు ప్రయత్నాలు

**విద్యకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది**

- 2016లోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు యూనివర్సిటీల చట్టం తీసుకొచ్చింది
- అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్న ఆలోచనతో ప్రైవేటు యూనివర్సిటీల స్థాపనకు నిర్ణయం తీసుకున్నాం
- గతంలో విశాఖలో సెంచూరియన్ యూనివర్సిటీ ఏర్పాటైంది
- ప్రైవేటు యూనివర్సిటీల సంస్థాగత మార్పులకు ఉద్దేశించి ఈ సవరణ బిల్లును తీసుకువచ్చాం
- రాష్ట్రంలో విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌ల ఏర్పాటు కోసం కూడా ప్రయత్నం చేస్తాం
- ప్రతిష్ఠాత్మక బిట్స్ పిలానీ సంస్థకు అమరావతిలో 70 ఎకరాలు కేటాయించాం
- డీప్ టెక్ యూనివర్సిటీ కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం
- విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీ రావాల్సి ఉంది..
- దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు ఏపీలో ఏర్పాటయ్యేలా చర్యలు : మంత్రి లోకేశ్

2లో



**అమరావతి:** విద్యకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ చట్ట సవరణ బిల్లును మంత్రి శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడారు. 2016లోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు యూనివర్సిటీల చట్టం తీసుకొచ్చిందని గుర్తు చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్న ఆలోచనతో ప్రైవేటు యూనివర్సిటీల స్థాపనకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. గతంలో విశాఖలో సెంచూరియన్ యూనివర్సిటీ ఏర్పాటైందన్నారు. ప్రైవేటు యూనివర్సిటీల సంస్థాగత మార్పులకు ఉద్దేశించి ఈ సవరణ బిల్లును తీసుకువచ్చామన్నారు. రాష్ట్రంలో విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌ల ఏర్పాటు కోసం కూడా ప్రయత్నం చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతిష్ఠాత్మక బిట్స్ పిలానీ సంస్థకు అమరావతిలో 70 ఎకరాలు కేటాయించామని.. టాటా లాంటి సంస్థలు కూడా వస్తున్నాయని వివరించారు. డీప్ టెక్ యూనివర్సిటీ కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీ

### మార్చిలోనే మాడు...

# పగులుతోంది..!!


### ఇక ఏప్రిల్, మేలో పరిస్థితి ఎలా ఉంటుందో..

### ఊహించుకుంటేనే భయం వేస్తుంది

- మే నెలలో కనిపించాల్సిన ఎఫెక్ట్- తెలుగురాష్ట్రాల్లో మార్చిలోనే కనిపిస్తోంది
- వడగాడ్పులు ఠారెత్తిస్తున్నాయి...
- ఉదయం పదకొండు దాటిందంటే చాలు- ఎండ మండిపోతుంది
- ఇప్పటికే టెంపరేచర్లు 42 డిగ్రీల మార్క్‌ను దాటేశాయి
- రెండు రాష్ట్రాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుంది
- ఒకవైపు ఎండవేడిమి, మరోవైపు ఉక్కపోతతో చుక్కలు చూస్తున్నారు
- మధ్యాహ్నం వేళ అసవరమైతేనే బయటకు రావాలంటూ సూచిస్తోంది
- ఎండ దెబ్బకు గురికాకుండా ఉండేందుకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది
- మార్చి రెండో వారంలోనే రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి

2లో

**మార్చిలోనే మాడు పగులుతోంది. ఇక ఏప్రిల్, మేలో పరిస్థితి ఎలా ఉంటుందో.. ఊహించుకుంటేనే భయం వేస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో ఎండలు ఎలా ఉన్నాయి. ఏ ప్రాంతాలకు రెడ్ అలర్ట్ ఇచ్చారు.? వాతావరణశాఖ హెచ్చరికలు ఏంటి..? తెలగు రాష్ట్రాల్లో వెదర్ రిపోర్ట్ ఎలా ఉంది..**



తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. మే నెలలో కనిపించాల్సిన ఎఫెక్ట్- తెలుగు రాష్ట్రాల్లో మార్చిలోనే కనిపిస్తోంది. వడగాడ్పులు ఠారెత్తిస్తున్నాయి. ఉదయం పదకొండు

సూర్య



### AI-సర్టిఫైడ్ ప్రొఫెషనల్, యువ మేధావి సిద్ధార్థ్ నంద్యాలను...

# అభినందించిన సీఎం చంద్రబాబు

**(మొదటిపేజి తరువాయి)** హాస్పిటల్‌లోని రోగులను సైతం పరీక్షించారు. సిద్ధార్థ్ స్వయంగా స్మార్ట్‌ఫోన్ ఉపయోగించి ఆసుపత్రిలోని రోగులపై పరీక్షలు నిర్వహించారు. సిద్ధార్థ్ సాధించిన పురోగతి గురించి తెలుసుకున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆయనను సచివాలయానికి ఆహ్వానించి, ఆయన సాధించిన విజయాన్ని స్వయంగా అభినందించారు. దాదాపు అరగంట పాటు జరిగిన ఈ సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధార్థ్ ప్రొఫైల్‌ను సమీక్షించి, కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలలో ఆయన తన పనిని కొనసాగించాలని ప్రోత్సహించారు. సైన్స్ అండ్ టెక్నాలజీకి గణనీయమైన కృషి చేస్తున్న ప్రపంచ తెలుగు ప్రతిభ కోసం తన దార్శనికతను ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి సిద్ధార్థ్‌కు పూర్తి మద్దతు ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా సిద్ధార్థ్ కు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో యువ ఆవిష్కర్తతో పాటు అతని తండ్రి మహేష్, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో సిద్ధార్థ్ చేసిన పని పట్ల తన ప్రశంసలను పంచుకున్నారు. "ఈ 14 ఏళ్ల బాలుడు గుండె సంబంధిత సమస్యలను గుర్తించడం సులభతరం చేశాడు! డల్లాస్‌కు చెందిన యువ AI ఔత్సాహికుడు, ఒరాకిల్, ARM రెండింటి నుండి సర్టిఫికేషన్‌లను కలిగి ఉన్న ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన AI-సర్టిఫైడ్ ప్రొఫెషనల్ సిద్ధార్థ్ నంద్యాలను కలవడం చాలా ఆనందంగా ఉంది. సిద్ధార్థ్ యాప్, సర్కాడియన్ AI, గుండె సంబంధిత సమస్యలను క్షణాల్లో గుర్తించగల వైద్యపరమైన పురోగతి." అని చంద్రబాబు పేర్కొన్నారు. "మానవజాతి ప్రయోజనం కోసం సాంకేతికతను ఉపయోగించడంలో సిద్ధార్థ్ అసాధారణ ప్రతిభ, అంకితభావం చాలా ఆకట్టుకుంది. ఇంత చిన్న వయస్సులో, అతను మనందరికీ ఒక ప్రేరణ. ఆరోగ్య సంరక్షణ సాంకేతికత పట్ల అతని మక్కువను కొనసాగించమని హృదయపూర్వకంగా ప్రోత్సహిస్తున్నాను. అతని అన్ని ప్రయత్నాలలో పూర్తి మద్దతుకు హామీ ఇస్తున్నాను." అంటూ సీఎం చంద్రబాబు రాసుకొచ్చారు.

### ఏపీలో విదేశీ యూనివర్సిటీల...

## క్యాంపస్‌లకు ప్రయత్నాలు

**(మొదటిపేజి తరువాయి)** రావాల్సి ఉందన్నారు. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు ఏపీలో ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు.

### ఏపీలో ప్రభుత్వ విభాగాలు, సంస్థల

## విద్యుత్ సర్‌ఛార్జి మాఫీ

**(మొదటిపేజి తరువాయి)** మేర చెల్లింపుల ఆలస్యంపై విధించిన సర్‌ఛార్జి రూ.3,158 కోట్లు ఉన్నట్టు స్పష్టం చేసింది. ఇందులో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కరెంటు బకాయిలు రూ.4,782 కోట్లుగా వెల్లడించింది. వీటిలో రూ.1,605 కోట్ల మేర సర్‌ఛార్జి కట్టాల్సి ఉందని ఈఆర్సీ స్పష్టం చేసింది. ప్రభుత్వ విభాగాలు, సంస్థలు కరెంటు బకాయిలు చెల్లించేందుకు గాను 2024-25 ఆర్థిక సంవత్సరానికి సర్‌ఛార్జిని మాఫీ చేసేందుకు ఈఆర్సీ అనుమతించింది. ప్రత్యేక కేసుగా పరిగణించి ఓటీఎస్ కింద రూ.1,605 కోట్ల మాఫీకి డిస్కమ్ లకు అనుమతి ఇస్తూ ఈఆర్సీ ఉత్తర్వులు ఇచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన కరెంటు బకాయిలను మాత్రం 2025 ఏప్రిల్ 17వ తేదీ లోపు చెల్లించాల్సిందిగా ప్రభుత్వ శాఖలకు ఆదేశాలు జారీచేసింది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ గడువు తేదీని పొడిగించొద్దని డిస్కమ్ లకు సూచిస్తూ ఏపీ ఈఆర్సీ ఉత్తర్వులు ఇచ్చింది.

### క్రికెట్ బ్యాట్ పట్టిన ఏపీ అసెంబ్లీ స్పీకర్

## అయ్యన్న పాత్రుడు



విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల స్పోర్ట్స్ మీట్ సందడిగా సాగుతోంది. క్రీడల్లో భాగంగా క్రికెట్ పోటీలను ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రడు ప్రారంభించారు. ఈ సందర్భంగా సరదాగా కాసేపు ఆయన బ్యాట్ పట్టి క్రికెట్ ఆడారు. ప్రజాప్రతినిధుల్లో ఉత్సాహాన్ని నింపారు.

### శ్రీశైలం ఆలయ ముఖద్వారం వద్ద

## ఎలుగుబంటి హల్చల్..

**సీసీ కెమెరాలో రికార్డ్!**

**పెద్దపులులు, చిరుతలు, ఎలుగుబంట్లు శ్రీశైలాన్ని వదలడం మరోసారి శ్రీశైలం ముఖ ద్వారం వద్ద ఎలుగుబంటి హల్చల్ చేయడం భక్తులను భయభ్రాంతులకు గురిచేసింది. రోడ్డు పై నడుస్తున్న ఎలుగుబంటిను చూసిన భక్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.**



నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం ముఖ ద్వారం వద్ద నిన్న రాత్రి 11 గంటలకు ఎలుగుబంటి హల్చల్ చేసింది. శ్రీశైలంకి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ముఖద్వారం కూడలి వద్ద ఎలుగుబంటు అటూ ఇటూ తిరుగుతూ శ్రీశైలానికి వచ్చే వాహనాలకు అంతరాయంగా మారింది. రోడ్డు పై నడుస్తున్న ఎలుగుబంటిను చూసిన భక్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. భక్తులు తమ సెల్ ఫోన్ ద్వారా చిత్రీకరించడం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ సంఘటన వెలుగులోనికి వచ్చింది ఎలుగుబంటి చూసిన భక్తులు నివ్వెర పోయారు. అయితే నెమ్మదిగా రోడ్డు దాటి అడవిలోకి వెళ్లిపోవడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఇదివరకు కూడ ఈ ఎలుగుబంటు పలుసార్లు భక్తులకు తారాసపడుతూనే ఉంది. నల్లమల అటవీ ప్రాంతమంతా వన్య మృగాలు తిరిగే ప్రాంతం కాబట్టి భక్తులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వాహనాలు నడపాలని జాగ్రత్తగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.


## కల్లంలో కాలిబూడిదైన మిర్చి..

**పోలీసుల విచారణలో వెలుగులోకి సంచలనాలు..!**

మంత్రాల చేస్తున్నాడని అనుమానం.. గ్రామంలో పెద్ద మనిషిగా ఎదుగుతూ పేరు వస్తుందనే అసూయ.. ఇవే ఆ రైతు కల్లంలోని 50 క్వింటాళ్ల మిర్చిని తగులబెట్టడానికి కారణమైంది. దీంతో ఆ రైతు అరుగాలం పండించిన పంట బూడదైంది. ఈ ఘటన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో చోటు చేసుకుంది. పినపాక మండలం వెంకట్రావుపేట మిర్చి దహనం కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల విచారణలో సంచలన విషయాలు బయటపడ్డాయి. మంత్రాలు చేపిస్తున్నాడని నెపంతో మిర్చి దగ్ధం చేశామంటూ నిందితులు పోలీసుల ముందు ఒప్పేకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం వెంకట్రావుపేటలో మార్చి 10వ తేదీన జరిగిన మిర్చి దహనం కేసును ఎట్టకేలకు చేధించారు పోలీసులు. పినపాకలో సంచలనం సృష్టించిన ఈ కేసును వారం రోజుల్లోనే నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బాలకృష్ణ, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు వ్యక్తులు వరుసకు మామ అల్లుళ్లు. వీరికి మిర్చి రైతు పురుషోత్తంకు మధ్య గత కొంతకాలంగా వివాదాలు కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో గత సంవత్సరం బాలకృష్ణ భార్య అనారోగ్యంతో మృతి చెందింది. దానికి ప్రధాన కారణం పురుషోత్తమే అని, అతను మంత్రాలు, చేతబడి చేయించచడం మూలంగానే తన భార్య చనిపోయిందని కక్ష పెంచుకున్నాడు బాలకృష్ణ. తన మామ అయిన వెంకటేశ్వర్లు తో విషయం చెప్పగా, తన ఎదుగుదలకు కూడా పురుషోత్తం అడ్డువస్తున్నాడని వెంకటేశ్వర్లు తెలిపాడు. ఇరువురు కలిసి ఎలాగైనా పురుషోత్తం పై కక్ష తీర్చుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే మార్చి 10వ తారీఖున పురుషోత్తంకు చెందిన కల్లంలో ఆరబెట్టిన సుమారు 50 క్వింటాల మిర్చిని పెట్రోల్ పోసి దహనం చేశారు. అనంతరం అక్కడి నుంచి జారుకున్నారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మంత్రాలు చేయిస్తున్నాడనే నెపంతోనే ఇద్దరు నిందితులు ఈ ఘటనకు పాల్పడ్డారని ఏడూళ్ల బయ్యారం ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపారు.

# మార్చిలోనే మాడు పగులతోంది..!!

**(మొదటిపేజి తరువాయి)** దాటిందంటే చాలు- ఎండ మండిపోతుంది. ఇప్పటికే టెంపరేచర్లు 42 డిగ్రీల మార్క్‌ను దాటేశాయి. దీంతో ఎండవేడిమికి బయటకు వెళ్లలేని పరిస్థితి ఉంది. రెండు రాష్ట్రాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో జనం అల్లాడుతున్నారు. ఒకవైపు ఎండవేడిమి, మరోవైపు ఉక్కపోతతో చుక్కలు చూస్తున్నారు. అత్యవసర పనుల కోసం బయటకు వచ్చేవారు.. వేడి గాలులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే.. వాతావరణ శాఖ అలెర్ట్ జారీ చేసింది.. మధ్యాహ్నం వేళ అసవరమైతేనే బయటకు రావాలంటూ సూచిస్తోంది.. ఎండ దెబ్బకు గురికాకుండా ఉండేందుకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది. మంగళవారం ఆంధ్రప్రదేశ్ లో 128 మండలాల్లో వడగాలులు, 29 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశముందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ చెప్పింది.. మంగళవారం (18-03-25) పార్వతీపురం మన్యం జిల్లా-13, శ్రీకాకుళం జిల్లా -7, విజయనగరం జిల్లా-8, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలాల్లో తీవ్ర వడగాల్పులు (29), వడగాల్పులు(99) ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు



%ూ్రూణహీూ% ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. అటు తెలంగాణలో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. మార్చి రెండో వారంలోనే రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇక ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉంది. నిన్న తెలంగాణలోని 22 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.. ఒకసారి నిన్నటి ఉష్ణోగ్రతలు ఒకసారి పరిశీలిస్తే.. ఆదిలాబాద్ 40.3, నిజామాబాద్ 40.1, భద్రాచలం 40, మహబూబ్ నగర్ 40, మెదక్ 39.4, హైదరాబాద్ 39.2 డిగ్రీల పగలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి..

**ఆంధ్రాలో అధికమైన ఎండ తీవ్రత..** ఆంధ్రాలో ఎండ తీవ్రత అధికమైంది. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. ఒకసారి ఏపీలో నిన్నటి ఉష్ణోగ్రతలు ఒకసారి పరిశీలిస్తే.. పార్వతీపురంమన్యం జిల్లా వీరఘట్టంలో 42.8℃, విజయనగరం జిల్లా తుమ్మికపల్లిలో 42.6℃, అనకాపల్లి జిల్లా నాతవరం, 42.1℃, ప్రకాశం జిల్లా పెద్దారవీడు, 42.1℃, నంద్యాల జిల్లా గోనవరంలో 42.1℃, కర్నూలు జిల్లా నన్నూర్ లో 41.7℃.. అధిక ఉష్ణోగ్రతలు నమోదు కాగా 40 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 78 మండలాల్లో వడగాల్పులు వీచినట్లు వాతావరణ కేంద్రం చెప్పింది.

## ఈ ఏరియాల్లోనే నీళ్ళ కరువు ఎందుకు..?

**రానున్న రోజులు భయంకరంగా మారనున్నాయా..?**

**గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం నీటి ట్యాంకర్ల సరఫరా 100 శాతం పెరిగింది. ప్రస్తుతం రోజుకు 11 వేల ట్యాంకర్లు సరఫరా అవుతున్నాయి. ఈ వేసవిలో ఇప్పటివరకు 4.5 లక్షల ట్యాంకర్లు పంపిణీ చేశారు. అయితే, ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, ఈ ట్యాంకర్లలో 4 లక్షలు కేవలం 22,000 మంది పదేపదే బుక్ చేసుకుంటున్నారు. ఈ వినియోగదారులు హైటెక్ సిటీ నుంచి బంజారాహిల్స్ వరకు విస్తరించిన ఉన్నత ప్రాంతాల్లో నివసిస్తున్నారు.**



రాష్ట్ర రాజధాని భాగ్యనగరం, ఒకప్పుడు నీటి వనరుల సమృద్ధితో ప్రసిద్ధి చెందిన నగరం. కానీ ఇప్పుడు హైదరాబాద్ మహానగరం నీటి ఎద్దడి సమస్యతో అల్లాడుతోంది. రానున్న రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని, ఏప్రిల్-మే నెలల్లో నీటి కటకట అనూహ్య స్థాయిలో ఉండవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం, హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఈ సమస్యపై అధ్యయనం చేసింది.

**100% పెరిగిన ట్యాంకర్ల సరఫరా..** గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం నీటి ట్యాంకర్ల సరఫరా 100 శాతం పెరిగింది. ప్రస్తుతం రోజుకు 11 వేల ట్యాంకర్లు సరఫరా అవుతున్నాయి. ఈ వేసవిలో ఇప్పటివరకు 4.5 లక్షల ట్యాంకర్లు పంపిణీ చేశారు. అయితే, ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, ఈ ట్యాంకర్లలో 4 లక్షలు కేవలం 22,000 మంది పదేపదే బుక్ చేసుకుంటున్నారు. ఈ వినియోగదారులు హైటెక్ సిటీ నుంచి బంజారాహిల్స్ వరకు విస్తరించిన ఉన్నత ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో నీటి కొరత ఎంత తీవ్రంగా ఉందంటే, Ikea చుట్టూ 4-5 కిలోమీటర్ల పరిధిలో ఒక్క చుక్క నీరు కూడా భూమిలో ఇంకే పరిస్థితి లేదు.

**సిమెంట్ టాపింగ్స్ అభివృద్ధి శాపంగా మారిందా?...** అభివృద్ధి పేరుతో నగరంలో వేసిన సిమెంట్ రోడ్లు మరియు టాపింగ్స్ ఇప్పుడు భూగర్భ జలాలకు పెను ముప్పుగా పరిణమించాయంటున్నారు నిపుణులు. వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా ఈ సిమెంట్ పొరలు అడ్డుకుంటున్నాయి. ఫలితంగా, భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోయాయి. ఒకప్పుడు బోర్ల ద్వారా సమృద్ధిగా లభించే నీరు ఇప్పుడు అరుదైన వనరుగా మారింది. Ikea వంటి ప్రాంతాల్లో అంతా సిమెంట్‌తో నిండిపోవడంతో, నీటి రీఛార్జ్ అవకాశం పూర్తిగా తగ్గిపోయింది.

**హై-రైజ్ భవనాల నీటి డిమాండ్..** సిమెంట్ టాపింగ్స్ ఒక్కటే కాదు, నీటి సమస్యకు మరో కారణం హై-రైజ్ భవనాలు. 100 గజాల స్థలంలో 5 నుంచి 8 అంతస్తుల భవనాలు నిర్మించి, ఒక్కో భవనంలో 50 మంది నివసిస్తున్నారు. ఈ భవనాల్లో నీటి వినియోగం అమాంతంగా పెరిగింది. కానీ భూగర్భ జలాలను రీఛార్జ్ చేసే వ్యవస్థలు లేకపోవడంతో సమస్య మరింత జటిలమైంది. ఒక వైపు నీటి లభ్యత తగ్గుతుండగా, మరోవైపు డిమాండ్ పెరుగుతుండటం ఈ సంక్షోభానికి ప్రధాన కారణంగా నిలుస్తోంది.


**ఈ వేసవిలో నీటి కటకట తప్పదా?..** ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, ఏప్రిల్ %-% మే నెలల్లో నీటి కొరత మరింత తీవ్ర స్థాయికి చేరే అవకాశం ఉంది. ఇప్పటికే ట్యాంకర్లపై ఆధారపడే వారి సంఖ్య పెరుగుతుండటం, భూగర్భ జలాలు ఇంకా అడుగంటుతుండటం ప్రమాదంగా మారింది. హైటెక్ సిటీ, బంజారాహిల్స్ వంటి ప్రాంతాల్లో నివాసులు ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**పరిష్కారం ఎక్కడ?...** రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఈ సమస్యపై కొంత అధ్యయనం చేసినట్లు చెబుతున్నప్పటికీ, ఇంకా ఆచరణ సాధ్యమైన చర్యలు కనిపించడం లేదు. సిమెంట్ రోడ్ల స్థానంలో తారు రోడ్ల వంటి పరిష్కారాలు, వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను అమలు చేయడం, హై-రైజ్ భవనాలకు నీటి రీఛార్జ్ వ్యవస్థలను తప్పనిసరి చేయడం వంటి చర్యలు తీసుకుంటే ఈ సమస్యను కొంతవరకు తగ్గించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## మహానగరానికి ముంచుకొచ్చిన ముప్పు...

**ప్రభుత్వానికి నివేదిక పంపిన జలమండలి**

హైదరాబాద్‌కు భూగర్భజల నీటి కరువు ముప్పు ముంచుకొచ్చింది. అభివృద్ధిలో దూసుకుపోతున్న హైదరాబాద్ మహానగరంలో అంతకు రెట్టింపు స్థాయిలో భూగర్భ




జలాలు కూడా అడుగంటి పోతున్నాయి. తాజా సర్వేనే అందుకు నిదర్శనం. ఔటర్ రింగ్ రోడ్డు వరకు దాదాపు 948 చదరపు కిలోమీటర్లలో సాంకేతిక నిపుణులతో జలమండలి జరిపిన సర్వేలో కేవలం 27 చదరపు కిలోమీటర్లు మినహా, మిగిలిన 921 చదరపు కిలోమీటర్లలో భూగర్భ జలాలు ప్రమాద స్థాయిలో హైదరాబాద్‌కు భూగర్భజల నీటి కరువు ముప్పు ముంచుకొచ్చింది. అభివృద్ధిలో దూసుకుపోతున్న హైదరాబాద్ మహానగరంలో అంతకు రెట్టింపు స్థాయిలో భూగర్భ జలాలు కూడా అడుగంటి పోతున్నాయి. తాజా సర్వేనే అందుకు నిదర్శనం. ఔటర్ రింగ్ రోడ్డు వరకు దాదాపు 948 చదరపు కిలోమీటర్లలో సాంకేతిక నిపుణులతో జలమండలి జరిపిన సర్వేలో కేవలం 27 చదరపు కిలోమీటర్లు మినహా, మిగిలిన 921 చదరపు కిలోమీటర్లలో భూగర్భ జలాలు ప్రమాద స్థాయిలో అడుగంటిపోయినట్లు నివేదిక సమర్పించారు. హైటెక్ సిటీ మాదాపూర్ శేరిలింగంపల్లి కూకట్పల్లి మిగతా 15 డివిజన్లో అత్యధికంగా నాలుగు లక్షల 50 వాటర్ ట్యాంకులు జలమండలి నుంచి రిపీటెడ్ గా 22,000 మంది బుక్ చేసుకున్నట్లుగా రికార్డులు బయటపడ్డాయి. విచిత్రంగా హైదరాబాద్ చరిత్రలోనే ఎన్నడు లేని విధంగా ఈ విధంగా వాటర్ ట్యాంకులు రిపీటెడ్ గా బుక్ కావడం పట్ల అధికారులు గ్రౌండ్లలో గ్రౌండ్ వాటర్ పై సర్వేలు చేశారు. దీంతో ఈ వాస్తవాలు బయటపడ్డాయి. హైటెక్‌సిటీ ఏరియాలోని ఐక్యా చుట్టూ దాదాపు 5 కిలోమీటర్ల రేడియస్ లో ఎక్కడ కూడా వర్షం నీళ్లు ఇంకే పరిస్థితి దాదాపుగా లేనట్టుగా అధికారులు గుర్తించారు. గత ఏడాది కంటే ఏడాది వర్షపాతం అధికంగా నమోదైనప్పటికీ ఎక్కడ కూడా వర్షం నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి లేకుండా సిమెంట్ టాపింగ్ చేయడం ఇంకుడు గుంతలు వంటివి లేకపోవడంతో పడిన వర్షం నీరు అంతా మూసీ నదిలోకి డ్రైనేజీ రూపంలో వెళ్ళిపోతున్నట్లుగా గుర్తించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిరోజు 11 వేల టాంకర్లను నగరవాసులు బుక్ చేసుకుంటున్నారు. గతంతో పోలిస్తే అదనంగా 100% పైగా వాటర్ ట్యాంకులకు డిమాండ్ పెరిగింది. అత్యధికంగా, హైటెక్ సిటీ శేర్లింగంపల్లి కూకట్పల్లి నిజాంపేట్ ప్రగతి నగర్ మాదాపూర్ మణికొండ ఎస్సార్ నగర్ ప్రాంతాలలో వాటర్ ట్యాంకర్లకు డిమాండ్ ఉంది. భూగర్భజాలాలు పడిపోవడంతో అపార్ట్మెంట్లో బోర్లు కూడా పనిచేయడం లేదు. జలమండలి వాటర్ ట్యాంకులపైనే ఈ కాలనీలన్నీ ఆధారపడ్డాయి హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు వరకు వాటర్ ట్యాంకులను సప్లై చేయడానికి మొత్తం 81 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లో ఉన్నాయి. అత్యవసర పరిస్థితులు ఏర్పడడంతో మరో 17 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి జలమండలి రంగం సిద్ధం చేసింది. గత ఏడాది 2024లో మొత్తం హైదరాబాద్ నగరానికి వాటర్ సప్లై చేయడానికి 586 వాటర్ ట్యాంకులు ఉన్నాయి. ప్రస్తుతం 678 వాటర్ ట్యాంకులను జలమండలి వినియోగిస్తుంది. దీనికోసం అధనంగా సిబ్బందిని కూడా జలమండలి నియమించింది.

### ఉప చరితకుంట అక్రమనకు గురికాకుండా

# చర్యలు తీసుకోండి

**ఉప చరితకుంట "ఉప చరిత"ను అభివృద్ధి చేయండి:విశ్వ హిందూ పరిషత్**

**రాయదుర్గం మార్చి 18 సూర్య న్యూస్** రాయదుర్గంలోని అత్యంత పురాతన దేవాలయాలైన శ్రీ జంబుకేశ్వర స్వామి మరియు శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయాలకు పూజా కైంకార్యాల నిమిత్తం పూర్వం ఏర్పాటు చేసుకున్న ఉపచారకుంట "ఉపచరిత"అనే కోనేరును ఇటీవల కొంతమంది దురా క్రమణ చేయడానికి ప్రయత్నిం చడం హేయమైన చర్య.పై తెలిపిన ఈ రెండు దేవాలయాల పూజా



ఉపచారాలు "కైంకర్యాలు"కోసం ఈ కోనేరును పూర్వం వినియోగించేవారనీ, దీనిని ఉపచార కుంట అని, కాలక్రమేణ దీనినీ ఉప చరిత కుంట అని పిలవబడుతోంది. అయితే కాలక్రమంలో ప్రభుత్వ మరియు దేవాదాయ శాఖ నిర్లక్ష్యం వల్ల కుంటలో పూడిక తీయలేకపోవడం కోనేరును శుభ్రపరిచేందుకు శ్రద్ధ తీసుకోకపోవడం తదితర కారణాలతో ఈ కుంట శిథిలావస్థకు చేరుకుంది. ఈ రెండు దేవాలయాలకు ఎంత ప్రాధాన్యత ఉన్నదో అంతే ప్రాధాన్యత ఈ ఉపచరిత కుంటకు ఉన్నదని ప్రజల ప్రగాఢ విశ్వాసం. అంతే కాకుండా ఇటీవల శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి దేవాలయ అభివృద్ధి పనుల నిమిత్తం మంజూరైన సుమారు రెండు కోట్లు నిధులలో ఈ ఉపచరిత కుంట అభివృద్ధి కూడా ఉన్నదని, అయితే ఈ ఉపచరిత కుంటను కొంతమంది ఆక్రమణదారులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం కబ్జా చేసేందుకు ప్రయత్నించడం దుర్మార్గమని విశ్వ హిందూ పరిషత్ ఖండిస్తున్నది.దేవాదాయ శాఖ అధికారులు ఈ విషయమై స్పందించి హిందువుల భక్తి విశ్వాసాలతో ముడిపడిన స్థలమును ఆక్రమణలకు గురికాకుండా అడ్డుకొని వీలైనంత త్వరగా మంజూరైన నిధులలో ఉప చరిత కుంటను అభివృద్ధి చేయాలని అలాగే ఆక్రమణకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలకు ప్రతిపాదించాలని స్థానిక ఈఓ గారిని విశ్వ హిందూ పరిషత్ విన్నవించుకొనడమైనది. ఇటీవల ఈ దురాక్రమణ విషయమై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాయదుర్గం తాహసిల్దార్ గారిని, కలెక్టర్ గారిని, జిల్లా మరియు జోనల్ ఎండోమెంట్ అధికారులను కోరడమైనదని విశ్వ హిందూ పరిషత్ సవినయంగా తెలియకోరుచున్నది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేవిరెడ్డిపల్లి రాజేష్, ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, సత్యనారాయణ, కోశాధికారి మాదుగొండే మల్లికార్జున, బజరంగ్దళ్ కన్వీనర్ తట్టే నాగేష్, ఉపాధ్యక్షులు వగ్గా ఆంజనేయులు మరియు అర్చక పురోహిత్ ప్రముఖ్ పూజారి ఆనంద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

**జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్**

**ప్రొద్దుటూరు మార్చి 18 సూర్య న్యూస్** మాల మహానాడు కడప బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నందు వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం తప్పుడు నివేదికను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన ఏకసభ్య కమిషన్ రాజీవ్ మిశ్రా 2011 జనాభా లెక్కల ప్రకారం నివేదిక తయారుచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఈయడం చాలా దుర్మార్గ చర్య దీనిపై ఆంధ్రప్ర దేశ్ ముఖ్యమంత్రి వర్యులు



కూడా క్షుణ్ణంగా పరిశీలన చేయాలని మనవి మాలలపై పక్షపాతం చూపకూడదని తెలియజేస్తున్నాను 2025 జనాభా లెక్కల ప్రకారం ఏసీ మాలలు ఎంతమంది ఉన్నారు ఎస్సీ మాదిగ సోదరులు ఎంతమంది ఉన్నారు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది దాన్ని బట్టి చూస్తే పర్సంటేజ్ అనేది ఎవరికి ఎక్కువ ఎవరికి తక్కువ అనేది నిర్ధారణజరుగుతుంది దీనిని పూర్తిగా ఖండిస్తున్నాము.ఈ కార్యక్రమంలో సత్రి లక్ష్మయ్య, రాష్ట్ర కార్యదర్శి గూడెం చెరువు సంపత్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలల పరిరక్షణ పందిటి మోహన్, కడప జిల్లా అధ్యక్షులు హ్యూమన్ రైట్స్ మేకల వెంకటన్న, శ్రీపతి భాస్కర్, దళిత సైన్యం మూటకట్ల ఆశీర్వాదం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పొద్దుటూరు పట్టణ అధ్యక్షులు జె పవన్, సాత్రి శేఖర్, రాబర్ట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మానవ హక్కుల సంఘం నియోజవర్గం

# అధ్యక్షులుగా ఎన్నికైన ఓబులేష్

**రాయదుర్గం మార్చి 18 సూర్య న్యూస్** ఏఐవైఎఫ్. ఎస్ఎఫ్ఐ సేవా భరత్ ఆకలి బంధం స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల సంఘం రాయదుర్గం



నియోజవర్గం అధ్యక్షులుగా ఎన్నికైన ఓబులేష్ అన్న గారికి ఘనంగా సత్కరించడం జరిగింది సేవ భారత్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగాధర్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన ఓబులేష్ గారికి పూలమాలలతో శాల్వవలతో ఘనంగా సన్మానించడం జరిగింది ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ సేవభారత్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గంగాధర్ ఆకలి బంధం సేవ సంస్థ సభ్యులు సురేష్ మాట్లాడుతూ ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షులుగా ఓబులేషు ను నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నాం అదేవిధంగా .రాయదుర్గం నియోజకవర్గంలో ఇప్పటికే నియోజవర్గ స్థాయి రిపోర్టర్ గా పనిచేస్తూ పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏ సమస్య వచ్చిన విలేకరుగా తన వృత్తిని నిర్వర్తిస్తూ ముందుకు వెళుతున్న ఓబులేష్ గారికి మరింతగా ఉన్నత స్థాయిని పెంచేలా పేద ప్రజల మానవ హక్కులకు ఎలాంటి భంగం కలిగిన వారికి అండగా ఉంటూ న్యాయపోరాటం చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఇప్పటికీ పూర్తి అవగాహన లేకుండా కొన్నిచోట్ల ఉండడం జరుగుతుంది అలాంటి వారికి ఈ దేశంలోన రాష్ట్రంలోన న్యాయస్థానలు పట్ల పోలీస్ వ్యవస్థ పట్ల ఈ చట్టంలో లోబడి ఉన్నటువంటి ప్రతి కార్యాలయంలో ప్రజా మానవ హక్కులు ఏంటని తెలియజేసి వారిని చైతన్య పరచడంలో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన సందర్భం ఉంది వీటి పైన పూర్తిస్థాయిలో ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం గా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి అవసరాలను వారి కష్టాలను తీర్చాలని చట్టాలో ఉన్నటువంటి సమస్యలను తెలియజేసి వారికి తోడ్పాటుగా ఉండాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ రాయదుర్గం తాలూక అధ్యక్షుడు కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు ఆకలి బంధం స్వచ్ఛంద సంస్థ సభ్యులు,దినకర్ జునైద్ జాఫర్, చిన్న సేవ భారత్ ట్రస్టు సభ్యులు రామంజి నాగరాజు రమేష్ తదితరుల పాల్గొన్నారు

# అధికారులూ... నా భర్తకు పింఛను ఇప్పించండి

**రెండు సంవత్సరాలగా మంచం మీదే ఉంటున్నాడు...కూటమి ప్రభుత్వం కనికరించాలి**

**కోనసీమ బ్యూరో మార్చి 18 సూర్య న్యూస్:** బ్రెయిన్ ట్యూమర్ వచ్చి రెండేళ్లుగా మంచం మీదే జీవచ్ఛవంగా పడి ఉన్నాడు.నెలనెలా మందులకే వేలాది రూపాయలు ఖర్చు అవుతున్నాయి. అటువంటి వ్యక్తికి పింఛను మంజూరు చేయడానికి అధికారులకు దయకలగడం లేదు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇటువంటి వారికి వెంటనే నెలకు రూ.15 వేలు మంజూరు అవుతున్నాయి. కానీ ఈయన విషయంలో మాత్రం అధికారులు పగబట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వివరాల్లోకెళ్తే తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం జేగురుపాడు గ్రామానికి చెందిన నాగిరెడ్డి సత్తిబాబు అనే 40 సంవత్సరాల యువకుడుకి దురదృష్టవశాత్తు బ్రెయిన్ ట్యూమర్ వచ్చింది. అప్పటినుంచి మంచం పైనే కదలలేని పరిస్థితుల్లో జీవిస్తున్నాడు. వ్యవసాయ కూలి కుటుంబానికి చెందిన వారు కావడంతో మందులతో వైద్యం చేయించడం భారంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో కనీసం బెడ్ రీడ్ పేషంట్లకు ఇచ్చే నెలకు రూ.15 వేలు పింఛను మంజూరైన కొంత వెసులుబాటు ఉంటుందని ప్రయత్నిస్తున్నారు.ఈయన కుటుంబ సభ్యులు ఎంత ప్రయత్నించినా వైద్య అధికారులు మాత్రం ఎందుకో స్పందించడానికి ఇంకా సమయం రావడం లేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఊరంతా ఇతని పరిస్థితి చెప్పడంతో రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి కూడా సత్తిబాబు ఇంటికి వెళ్లి





స్వయంగా చూసి చలించి పోయారు. వెంటనే పింఛను వచ్చే ఏర్పాటు చేయాలని ఎంపిడివో రమేష్ కు సూచించారు. వైద్య అధికారులతో కూడా ఫోన్ లో మాట్లాడారు.అయినా పింఛను మంజూరు కాలేదు. అంతకు ముందు నుంచే పింఛను కోసం వీరు చేయని ప్రయత్నం లేదు.ఆ గ్రామ ఎంపిటీసి నాగిరెడ్డి సూర్య రామకృష్ణ రోజా ఇతని పరిస్థితిని అధికారులకు తెలియజేస్తూనే ఉన్నారు. ప్రతీ నెల పింఛను పంపిణీ జాబితాలో పేరు వస్తుందని ఎదురు చూడటం... రాలేదని తెలుసుకుని నిరుత్సాహ పడటం ఆ కుటుంబానికి ఆనవాయితీగా మారింది. సత్తిబాబులో కదలలేని పరిస్థితిలో ఉన్నందున కుటుంబ సభ్యులు అతని ఫోటోలు,వీడియోలు తీసుకుని అధికారులకు మొరపెట్టుకున్నా ఆలకించే వారే కరువయ్యారు. సదరం సర్టిఫికెట్ ఉంటే వెంటనే పింఛను వస్తుందని చెప్పడంతో అతి కష్టం మీద కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్కి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. అక్కడ 90 శాతం వైకల్యాన్ని గుర్తించి ధృవపత్రం ఇచ్చారు.అయినా పింఛను మాత్రం మంజూరు కాలేదు. ప్రస్తుతం అతను శరీర భాగాలలో ఎలాంటి కదలలేక లేవు.బడికి వెళ్లే ఇద్దరు చిన్నారులతో ఓపక్క ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ మరోపక్క మంచానికే పరిమితమై భర్త ఆరోగ్య పరిస్థితులను చూసుకుంటూ సత్తిబాబు భార్య చక్రవేణి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

### నిజాయితీ, నిబద్ధతతో...

# విధులు నిర్వర్తించండి

**ఏరియా జియం దుర్గం రామచందర్**

**మణుగూరు మార్చి 18 సూర్య న్యూస్:** మణుగూరు ఏరియా సింగరేణిలో పని చేస్తూ మెడికల్ ఇన్వలిడేట్ అయిన 10మంది ఉద్యోగుల కుటుంబాలకు చెందిన అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలను ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చేతుల మీదుగా అందించారు. మంగళవారం జిఎం కార్యాలయ ప్రాంగణంలో 09 మంది పురుష డిపెండెంట్లతో పాటు ఒక మహిళా డిపెండెంట్లకు సింగరేణిలో ఉద్యోగ నియామక




పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి అంటే కేవలం ఉద్యోగులకు జీవనోపాధి కల్పించే ఓ సాధారణ సంస్థ కాదు ఉద్యోగుల శ్రమశక్తి అధికారులు మేధోశక్తి కలబోతతో ప్రకృతికి విరుద్ధంగా పని చేస్తూ బొగ్గు ఉత్పత్తి చెయ్యడం ద్వారా ఎన్నో పరిశ్రమలకు, విద్యుత్ ఉత్పాదక కేంద్రాల మనుగడకు ఊతం ఇస్తున్నా గొప్ప సంస్థ మన సింగరేణి అని కొనియాడారు. ఇందులో ఉద్యోగం చెయ్యడం అంటే అదో భాద్యత, ఆభాద్యతను సక్రమంగా నిర్వర్తించే వాళ్ళు సుదీర్ఘ కాలం కుటుంబ అవసరాలకు, బిడ్డల బంగారు భవిష్యత్తు సరిపడా సంపాదన జీత భత్యాల రూపంలో పొందవచ్చునన్నారు. సకల సౌకర్యాలు, అంతేగాక పదవి విరమణ చేశాక వచ్చే పెన్షన్ తో శేష జీవితం సుఖంగా గడుపవచ్చని తెలిపారు. ఇన్ని రకాలుగా ప్రయోజనాలు చేకూర్చే సింగరేణిలోఉద్యోగం పొందడం గొప్ప అవకాశంగా భావించి దుమ్మాలు చేయకుండా క్రమశిక్షణతో, రక్షణతో నిజాయితీ నిబద్ధతతో పని చేస్తూ ప్రత్యక్షంగా సంస్థ పురోభివృద్ధికి పరోక్షంగా బంగారు తెలంగాణ సహకారానికి తమ శక్తియుక్తులు ధారబోస్తూ ఉత్తమ ఉద్యోగులుగా పేరు పొందాలని ఆకాంక్షించారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) అధికార ప్రతినిధి ఎస్. రమేశ్, డిజిఎం (ఐఈ) వెంకట్రావు, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు, సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, రామేశ్వర్ రావు, చంద్ర కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ

**శ్రీశైలం(దేవస్థానం) మార్చి 18 సూర్య న్యూస్** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున ( ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 15న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది.అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు (కొబ్బరికాయలు, గుమ్మడి కాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ



వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా మంగళవారం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు, కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

## విద్యార్థుల తల్లిదండ్రుల తాటతీస్తున్న విద్యాసంస్థలు

**గుంతకల్లు మార్చి 18 సూర్య న్యూస్ :** పట్టణంలోని కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు కేవలం నర్సరీ విద్యార్థులకు అడ్మిషన్స్ కొరకు వేలకు వేలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని,అలాగే పాఠ్య పుస్తకాలు అధిక రేట్లకు ప్రింట్ చేయిస్తున్న విద్యా సంస్థల మీద తగు చర్యలు తీసుకోవాలని,విద్యా సంస్థ లు చేస్తున్న దోపిడీ ని యంత్రించి అన్ని స్కూల్లకు ఒకే రకమైన ఫీజులు వసూలు చేసే విధంగా



చర్యలు తీసుకోవాలని గుంతకల్లు ఆర్డిఓ మరియు ఎంఈఓ కు పట్టణానికి చెందిన జనసేన పట్టణ అధ్యక్షులు బండి శేఖర్,బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనగొంది విజయలక్ష్మి, బిజెపి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మహిళ మోక్ష గుర్రం సూర్యనారాయణ, కిసాన్ మోక్ష స్టేట్ ఎగ్జిక్యూటివ్ టిడిపి నాయకులు టిడిపి ముఖ్య నాయకులు ఫజలు, కాజా,ఆమ్ ఆద్మీ పార్టీ మహమ్మద్ గౌస్, తదితర నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

### వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు

# కట్టబెడుతున్న మోడీ సర్కార్

**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షుడు భాగం హేమంతరావు**

**మహబూబాబాద్ మార్చి 18 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏ ఐ కె ఎస్ మహబూబాబాద్ జిల్లా మూడవ మహాసభ బయ్యారం మండల కేంద్రంలో కోదండరాం ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ మూడవ మహాసభకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు నెల్లూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఈ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు





భాగం హేమంతరావు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్ప డానికి మోడీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు..అదేవిధంగా మోడీ బిజెపి ప్రభుత్వ హయాంలో గత 15 నెలలో వ్యవసాయ రంగం పూర్తిగా నిర్వీర్యమైపోయిందని అన్నారు. మోడీ మెడలు వంచిన చరిత్ర రైతులదే అని తెలిపారు, దేశంలో మొట్టమొదటి రైతు సంఘంగా ఏఐకేఎస్ అనేక రైతాంగ సమరశీల పోరాటాలు నిలిచిందన్నారు. రైతన్నకు అండగా నిలుస్తున్నది రైతు సంఘమే అన్నారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్లో కేటాయింపులు తగ్గిస్తున్న బిజెపి ప్రభుత్వం రైతాంగానికి ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలతో రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టి దేశంలో రైతుల ఆత్మహత్యలు కారణమవుతుందని అన్నారు, నిజామాబాద్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ మహాసభలో సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారథి రెడ్డి. నల్లు సుధాకర్ రెడ్డి. కట్టెబోయిన శ్రీనివాస్, నెల్లూరి నాగేశ్వరరావు. మేక వీరన్న. సారిక శ్రీనివాస్. నాదెళ్ల పద్మ. కళింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడు అడబాల ర్యాలి గ్రామ పర్యటన

**ఆత్రేయపురం మార్చి 18 సూర్య న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీ వేమా ర్యాలి గ్రామంలో ఆత్రేయపురం మండల అధ్యక్షుడు యు వెంకటేశ్వరరావు స్వగృహానికి వచ్చారు . ఆయనకు మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, మండల నాయకులు, కార్యకర్తలు దుస్సాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ సూచనల మేరకు, రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాలతో జిల్లాలోని నూతనంగా మండల అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన వారి గృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ కార్యక్రమాలు, పార్టీ బలోపేతానికి సంబంధించి దిశానిర్దేశం చేస్తున్నామని, అందులో భాగంగా ఈరోజు ఆత్రేయపురం మండలంలో నూతన అధ్యక్షునిగా బాధ్యతలు తీసుకున్న యు వెంకటేశ్వరరావు గృహానికి ర్యాలి గ్రామం విచ్చేసామని తెలిపారు. అలానే మండలంలోని 17 గ్రామాలలో ప్రతి




బూత్ నందు బిజెపి జెండా రెపరెపలాడాలని, బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతా కలిసి ముందుకు సాగాలని ఆయన కోరారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో అందిస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాలలో ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయాన్ని సందర్శించారు. వీరికి ఆలయ ఈవో భాగవతుల వెంకట రమణమూర్తి స్వామివారి దర్శనం కోసం ఏర్పాటుచేసారు. దర్శనానంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు, ఆలయ ఈవో, అర్చకులు, సిబ్బంది శ్రీ స్వామి వారి శేషవస్త్రం, ఫొటో, చరిత్ర పుస్తకం, శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చీకురుమెల్లి శ్రీనివాసరావు, కొత్తపేట నియోజకవర్గ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి తాడాల సుబ్రమణ్యం (పండు), రాష్ట్ర కిసాన్ మోర్చసభ్యులు చేకూరి రమేష్ వర్మ, ఓబీసీమోర్చా కార్యవర్గ సభ్యులు గూడవెల్లి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు వానపల్లి శేషగిరిరావు, బూత్ కమిటీ అధ్యక్షులు నరుకుల వీరభద్రం, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను నమ్మించి మోసగించిన
# ఘనుడు చంద్రబాబు

**మహిళా సాధికారత గురించి మాట్లాడే అర్హతే లేదు**

**మండిపడ్డ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ సునంద**

**నెల్లూరు మార్చి 18 సూర్య న్యూస్ :** అసెంబ్లీ వేదికగా మహిళా సాధికారత గురించి సీఎం చంద్రబాబు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని వైయస్ఆర్



కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీ సునంద మండి పడ్డారు. మహిళలను నమ్మించి మోసం చేస్తున్న చంద్రబాబుకు మహిళా సాధికారతపై మాట్లాడే అర్హతే లేదని అన్నారు.మంగళవారం నెల్లూరు వైయస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలు ఏదీ? అని ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు ఊసే లేదన్నారు.ఆడబిడ్డ నిధికి బడ్జెట్‌లో కేటాయింపులు శూన్యం అన్నారు. తల్లికి వందనంకు కూడా అరకొర కేటాయింపులే ఎక్కడ అని ప్రశ్నించారు.దీపం పథకం కూడా పూర్తి అమలు చేయడం లేదు అని మండిపడ్డారు.వైయస్ఆర్‌సీపీ హయాంలోనే మహిళలకు న్యాయం,మహిళల ఆర్థిక స్వావలంభనకు చేయూత, ప్రతి మహిళకు అన్నగా అండగా నిలిచిన వైయస్ జగన అని చెప్పారు.వైయస్ జగన్ హయాంలోనే రాష్ట్రంలో మహిళలకు ఆర్థిక స్వావలంభన సాధ్యపడిందని అన్నారు. ఎన్నికల్లో మహిళలకు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు వాటిని పూర్తిగా విస్మరించారు. గతంలో వైయస్ జగన్ స్కూళ్ళలో డ్రాప్ అవుట్స్‌ను తగ్గించేందుకు గానూ అమ్మ ఒడి పథకాన్ని తీసుకువచ్చారు. దానిని చూసి కాపీ కొట్టి తల్లికి వందనంను కూటమి పార్టీలు ప్రకటించాయి. తీరా అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఈ పథకాన్ని అమలు చేయకుండా నీరుగారుస్తున్నారు. తల్లికి వందనంకు ఏడాదికి వాస్తవానికి రూ.13వేల కోట్లు అవసరం కాగా తాజాగా 2025-26 ఆర్థిక సంవత్సరంకు బడ్జెట్‌లో రూ.8200 కోట్లు కేటాయించారు. ప్రస్తుతం కొనసాగుతున్న 2024-25 సంవత్సరానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు అని తెలిపారు.


**హామీల అమలుకు ఎగనామం:-** పొరుగు రాష్ట్రాలను చూసి కూటమి పార్టీలు మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రకటించాయి. ఆయా రాష్ట్రాల్లో అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని అక్కడి ప్రభుత్వాలు అమలు చేశాయి. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదినెలలు అవుతున్నా మహిళలకు ఉచిత బస్సు అనే ఊసే ఎత్తడంలేదు. అలాగే ఆడబిడ్డ నిధి పేరుతో 18-60 సంవత్సరాల లోపు ఉన్న వారికి ప్రతినెలా రూ.1500 ఇస్తామంటూ ప్రకటించి, ఈ రోజుకూ వారికి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. దీపం పథకంకు కావాల్సింది రూ.4 వేల కోట్లు అయితే బడ్జెట్‌లో కేటాయించింది చూస్తే రూ.2439 కోట్లు. రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సిలెండర్లు ఉన్న బిపిఎల్ కుటుంబాలు 1.48 కోట్లు. ఈ ఏడాది ఒక్క సిలెండర్ మాత్రమే 90 లక్షల కుటుంబాలకు మాత్రమే ఇచ్చారు. యాబై ఏళ్ళకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నారు. కానీ దీనిని ఎక్కడా అమలు చేయడం లేదు. తెలుగుదేశం పార్టీ అంటే తెలుగింటి మహిళల పార్టీ అంటూ చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా మహిళలకు రూ.3 నుంచి 10 లక్షల వరకు సున్నావడ్డీ రుణాలు ఇస్తామని అన్నారు. అవి ఎప్పుడు ఇస్తారో చంద్రబాబు ప్రకటన చేయాలి. రాష్ట్రంలో లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేస్తామని అన్నారు. మిగిలిన 2.49 కోట్ల మంది ఆడబిడ్డలకు ఎలా న్యాయం చేస్తారని చంద్రబాబును ప్రశ్నిస్తున్నాం.

**గతంలోనూ మహిళలను మోసగించారు:-** 2014-19 మధ్య చంద్రబాబు హయాంలో ఎన్నికల్లో డ్వాక్రా మహిళలకు రూ.14వేల కోట్లు రుణమాఫీ అంటూ హామీ ఇచ్చి మొండిచేయి చూపించారు. 2016 అక్టోబర్ నుంచి సున్నావడ్డీకి కూడా ఎగనామం పెట్టారు. ఆనాడు మోసం చేసి, తాను మారిపోయాను అంటూ మహిళల కోసం కొత్త హామీలు ప్రకటించి మళ్లీ అధికారంలోకి వచ్చారు. ఆనాడు వైయస్ జగన్ గారు దిశ యాప్‌ను తీసుకువస్తే, దానిని చంద్రబాబు పేరుమార్చి శక్తి యాప్ అంటూ ఇప్పుడు హంగామా చేస్తున్నారు. వైయస్ జగన్ తీసుకువచ్చిన వ్యవస్థలను కాపీ కొడుతున్నారు.

**ఆశా వర్కర్లు ను నిలువునా మోసం చేశారు , మహిళా వాలంటీర్ ల కడుపుకొట్టారు..** 2024 ఎన్నికల ప్రచారంలో ఆశా వర్కర్లు కు జీతాలు పెంచుతామని పనిభారం తగ్గిస్తామని చెప్పి నిలువునా మోసంచేశారు. గ్రామీణ ప్రాంతాలలో చదువుకోని మహిళలకు, గర్భవతులకు ఆశా వర్కర్లు అండగా వుండి వారికి అవసరమైన మందులు , పౌష్టికాహారం అందించి కష్టపడి పనిచేస్తున్నారు. వారికి ప్రస్తుతం పెరిగిన ఖర్చులకు అనుగుణంగా 20000 జీతం కూడా ఇవ్వకపోవడం దారుణం అని అన్నారు.ఇల్లు వదిలి బయటకు వెళ్ళి పనిచేసుకోలేని మహిళలకు తమ ఊరిలో , తమ ఇంటికి చుట్టుపక్కల వలంటీర్ గా పనిచేసుకుంటూ నెల నెల 5000 రూ గౌరవవేతనం పొందుతూ ఆర్థిక బద్రత పొందుతున్న మహిళలను మీకు 10000 ఇస్తాం కూటమికి ఓటు వేయమని చెప్పి ఇప్పుడు అసలు ఉద్యోగమే లేకుండా చేసి వారి కడుపుకొట్టడం న్యాయమా అని అడుగుతున్నాము.

**మహిళలను అన్ని విధాలుగా ప్రోత్సహించిన వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం:-** వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో మహిళలను అన్ని విధాలుగా ప్రోత్సహించింది. వారిని ఆర్థిక, రాజకీయ, సామజికంగా ప్రగతి వైపు నడిపించింది. చేయూత ద్వారా ప్రతి మహిళలకు ఏటా రూ.18,750 అందించి వారిని ఆర్థిక స్వావలంభన వైపు నడిపించారు. ఆసరా ద్వారా నాలుగు విడతలుగా 2019 ఏప్రిల్ వరకు ఉన్న మహిళల అప్పును వారి ఖాతాలకు జమ చేశారు. 32 లక్షల మంది మహిళలకు ఇళ్ళస్థలాలు ఇచ్చారు. 22 లక్షల పక్కాగృహాలు నిర్మించి ఇచ్చారు. ప్రతి మహిళకు ఒక ఆస్తిని సమకూర్చలనే లక్ష్యంతో పనిచేశారు. నామినేటెడ్ పదవులు, నామినేటెడ్ వర్క్స్ లో మహిళలకు యాబై శాతం కేటాయించారు. స్థానిక సంస్థల పదవులను కూడా యాబైశాతం మహిళలకే ఇచ్చారు.

## బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా అన్నెపాగ



**జగ్గయ్యపేట మార్చి18 సూర్య న్యూస్ :** బార్ అసోసియేషన్ ఎన్నికలకు సంబందించి మంగళవారం సాయంత్రంతో నామినేషన్ ప్రక్రియ ముగిసింది..ప్రెసిడెంట్ అభ్యర్థిగా అన్నెపాగ సుందరరావు నుండి ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సుందరరావు ఖరారైనట్లేనని స్థానిక న్యాయవాదులు అంటున్నారు.

## రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ అవసరం



**కొవ్వూరు మార్చి 18 సూర్య న్యూస్ :** నియోజకవర్గ రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ ఎంతో అవసరం అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో మాట్లాడారు ఆయన మాట్లాడుతూ 2014-19 సంవత్సరంలో సీఎంగా చంద్రబాబు భూసార పరీక్షలు, అవసరమైన వ్యవసాయ సామగ్రి అందించి అన్నదాతలను ఆదుకున్నారు అయితే, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ రైతుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

# సూర్య వెలుగు కథనానికి విశేష స్పందన

**అరకొర ఏర్పాట్లతో ప్రారంభమైన పది పరీక్షలు అన్న సూర్య న్యూస్ శీర్షికకు స్పందించిన మండల విద్యాశాఖ అధికారులు**

**హొళగుంద మార్చి 18 సూర్య న్యూస్:** రాష్ట్రంలో అన్నిచోట్ల సోమవారం అనగా ఈనెల 17వ తేదీ నుంచి పదవ తరగతి



అరకొర ఏర్పాట్లతో ప్రారంభమైన పది పరీక్షలు

పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైన విషయం అందరికీ తెలిసిందే. అయితే హొళగుంద మండల కేంద్రంలో మాత్రం పదవ తరగతి పరీక్షలను అక్కడి స్థానిక అధికారులు అరకొర వసతులతో పరీక్షలను ప్రారంభించారని ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులకు బెంచీలు లేకుండా నేల మీదే పరీక్షలు రాయిస్తున్నారని సోషల్ మీడియా మాధ్యమంగా స్థానికంగా నెలకొన్న సమస్యను సూర్య (వెలుగు) దినపత్రికలో ప్రచురించడంతో, మంగళవారం ఎట్టకేలకు అధికారులలో చలనం మొదలై వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. ఇందులో భాగంగానే స్థానిక ఎంఈఓ 1,2-



లుజగన్నాథం,సత్యనారాయణలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తక్షణమే స్పందించి స్థానికంగా రెండు సెంటర్లలో పది పరీక్షల నిమిత్తం నియమించబడిన ఇద్దరు చీఫ్ సూపర్డెంట్ కబీర్ సాబ్, మరియు పంపావతి గౌడ్ లను వారి పరీక్షల విధులు నుండి వైదొలగించి వారిని తక్షణమే అభివృద్ధిల నుండి తొలగించటం జరిగింది. వారి స్థానంలో నేటి నుండి మల్లికార్జున గౌడ్, మరియు హుస్సేన్ సాబ్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు . అంతే కాకుండా ఎంఈఓ లు హుటాహుటిన బెంచీలు లేని రెండు సెంటర్లలో స్థానిక ప్రైవేటు పాఠశాలల నుండి బెంచీలను తీసుకువచ్చి ఆ సెంటర్లలో బెంచీలను వెంటనే ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారు. అలాగే వికలాంగులకు ప్రత్యేక ఏర్పాట్ల కోసం కూడా ప్రత్యేక చర్యలను చేపట్టామని తెలిపారు. పలు పత్రికలలో వచ్చిన కథనాలకు స్పందించి ఎంఈఓ తీసుకున్న




చర్యలకు విద్యార్థులు తల్లిదండ్రులు, మరియు ప్రజా సంఘాల నేతలు కూడా అధికారులకు అభినందనలు తెలిపారు. అంతేకాకుండా స్థానిక బెంచీల కోసం వెంటనే స్పందించి పదవ తరగతి పరీక్షల నిర్వహణ కోసం బెంచీలను అందించిన ప్రైవేటు పాఠశాలలు నేతాజీ పబ్లిక్ స్కూల్, రాయల్ రిఫా, రీవా పబ్లిక్ స్కూల్, విస్డం పబ్లిక్ స్కూల్ యాజమాన్యాలకు సైతం ఎంఈఓ లు ధన్యవాదాలు తెలిపారు. నేటి నుండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని మండల విద్యాశాఖ అధికారులు చెప్పుకొచ్చారు.

## అన్నవరం-బాపట్ల మధ్య కోస్టల్ రైల్వే కారిడార్ ఏర్పాటుకు
# చర్యలు తీసుకోవాలి

**లోక్ సభ లో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ డిమాండ్**

**సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే శాఖ**

**కాకినాడ బ్యూరో మార్చి 18సూర్య న్యూస్** కాకినాడ జిల్లా అన్నవరం నుండి బాపట్ల వరకు కోస్టల్ రైల్వే కారిడార్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్



శ్రీనివాస్ కోరారు. సోమవారం లోక్ సభలో రైల్వే శాఖ డిమాండ్స్ ఫర్ గ్రాండ్స్ పై జరిగిన చర్చలో భాగంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 947 కి. మీ సుదీర తీర ప్రాంతం భారీ ఎగుమతులతో ప్రధాన పోర్టులు ఉన్నప్పటికీ రైల్వే కారిడార్ లేకపోవడం వల్ల వాణిజ్యం, లాజిస్టిక్స్ తో పాటు ప్రాంతీయ పోర్టుల అనుసంధానం లో ఆటంకాలు ఎదురవుతున్నాయని తెలిపారు. దీన్ని అధిగమించేందుకు ఆంధ్రప్రదేశ్ లో కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం ఓడ రేవులను అనుసంధానం చేస్తూ త్వరితగతిన కోస్టల్ కారిడార్ ఏర్పాటు చేస్తే సరుకు రవాణా సులభతరం అవ్వడంతో పాటు వ్యవసాయరంగం, సీ ఫుడ్స్ ఎగుమతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కేవలం 30 కి. మీ కొత్త రైల్వే ట్రాక్, తక్కువ పెట్టుబడితో కోస్టల్ కారిడార్ పూర్తయ్యే అవకాశం ఉందని తద్వారా కాకినాడ వాసుల చిరకాల వాంఛ అయిన రైల్వే మెయిల్ లైన్ డిమాండ్ కూడా నెరవేరుతుందని అలాగే కారిడార్ పూర్తయితే బొగ్గుపై ఆధారపడడం తగ్గడంతో పాటు రైల్వే సరుకు రవాణా సులభతరం అవుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి,వికసిత్ భారత్ 2047 ను దృష్టిలో ఉంచుకొని కేంద్ర రైల్వే శాఖ చొరవ తీసుకొని కోస్టల్ కారిడార్ ప్రాజెక్ట్ పై త్వరితగతిన అధ్యయనం చేయాలని కోరారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృషితో కేంద్ర ప్రభుత్వం విశాఖ కేంద్రంగా సౌత్ కోస్టల్ రైల్వే జోన్ ఏర్పాటు చేయడంతో పాటు రాజధాని అమరావతికి కొత్త రైల్వే లైన్, రైల్వే బడ్జెట్లో ఏపీకి అత్యధికంగా 9, 417 కోట్లు కేటాయింపులు చేయడం పట్ల ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రధాని నరేంద్ర మోడీకి,కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## విశాలాక్షి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవ వేత్తకు ఘన సన్మానం



**యాడికి మార్చి 18 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని విశాలాక్షి ఖాదీ కార్యాలయంలో విశాలాక్షి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవ వేత్త జూటూరు అబ్దుల్ రజాక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జూటూరు అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ విశాలాక్షి సేవా ట్రస్ట్ సేవలు మరింత విస్తృతం చేసి నిరుపేదలకు అందే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం విశాలాక్షి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు భరత్ కుమార్ ఉపాధ్యక్షుడు పి. శివకుమార్ జూటూరు అబ్దుల్ రజాక్ ను శాలువా, ఖాదీ మాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో గుండా నారాయణస్వామి లక్ష్మయ్య గంగిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కేపి ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో...
# అకాడమిక్ బృందం సభ్యులు

**గుంతకల్లు మార్చి 18 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ఈరోజు 2023-24 మరియు 2024-25 విద్యా సంవత్సరమునకు సంబంధించి ప్రగతిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన ప్రమాణాలను, మౌలిక సదుపాయాలను, అభివృద్ధి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించడానికి అకాడమిక్ బృందం సభ్యులు కళాశాలను పరిశీలించడం జరిగింది.




కమిషనర్ ఉన్నత విద్యాశాఖ మంగళగిరి ,విజయవాడ వారి ద్వారా నియమింపబడిన అకాడమిక్ ఆడిట్ బృందం సభ్యులు డాక్టర్ బి క్రాంతి కుమార్ రసాయన శాస్త్ర అధ్యాపకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎమ్మిగనూరు మరియు జే.సైఖ్వాపర్వీన్ ,ఆంగ్ల అధ్యాపకురాలు కే.ఎస్.ఎన్ ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) అనంతపురం, కళాశాలలోని అన్ని శాఖలను పరిశీలించారు.సంబంధిత అధ్యాపక బృందంతో చర్చించి వివిధ అంశాలపై తయారుచేసిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. అధునాతనజీమ్ పరికరాలు, కంప్యూటర్ ల్యాబ్లు, డిజిటల్ క్లాస్ రూమ్స్, వర్చువల్ క్లాస్ రూమ్స్, సైన్స్ లాబరేటరీస్, లైబ్రరీ, తరగతి గదులు, విద్యార్థినుల కొరకు ఏర్పాటు చేయబడిన తాత్కాలిక వసతి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఏర్పాటుచేసిన ఉచిత మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి విద్యార్థులతో చర్చించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల కొరకు ఏర్పాటు చేయబడిన ఈ మధ్యాహ్న భోజనం పథకాన్ని ఆసక్తిగా పరిశీలించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అన్ని అంశాలపై పూర్తిస్థాయి సమీక్ష చేసి కళాశాలకు 'ఏ' గ్రేట్ ను ప్రకటించారు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ లక్ష్మయ్య అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయం తనిఖీ చేసిన ఎంపీడీవో

**గోరంట్ల మార్చి18 సూర్య న్యూస్** మండల పరిధిలోగల కొండాపురం గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఎంపీడీవో నరేంద్ర కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది హాజరును ,రికార్డులను పరిశీలించారు, సచివాలయ సిబ్బందికి సర్వేలపైన, ప్రభుత్వం పథకాల పైన తగిన సూచనలను ఇచ్చారు. ఆలాగే సచివాలయ సిబ్బంది పనితీరు పై విచారణ చేసి సచివాలయం కి సమస్యలపై వచ్చి ప్రజలను గౌరవించి వారి సమస్యలను తీర్చే విధంగా కృషి చేయాలని తెలిపారు.



# కూటమి ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమానికి కట్టుబడి ఉంది

**ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామరాజు**

**మంత్రాలయం మార్చి 17 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమానికి కట్టుబడి ఉందని ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరామరాజు పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో ఆయన మంగళవారం పాత్రికేయుల సమావేశంలో నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమాన్ని, బ్రాహ్మణ కార్పొరేషన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు .కానీ కూటమి ప్రభుత్వం హామీలలో చెప్పిన విధంగానే బ్రాహ్మణుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన అన్నారు. బ్రాహ్మణులకు ఇచ్చిన హామీల మేరకు బ్రాహ్మణ అర్చకులకు ధూప దీప నైవేద్యాలకు 5000 రూపాయల నుంచి పదివేల రూపాయల పెంచిందని అలాగే, ఆలయ అర్చకులకు వేతనాలు పదివేల రూపాయల నుంచి 15వేల రూపాయలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అలాగే ,మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో బ్రాహ్మణ



సంక్షేమానికి 345 కోట్ల రూపాయలను కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు . అలాగే 2014 ,19 మధ్య టిడిపి ప్రభుత్వం బ్రాహ్మణులకు అమలు చేసిన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గరుడ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వం గరుడ పథకాన్ని అమలు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .అలాగే పేద బ్రాహ్మణులకు విదేశీ విద్యను దూరం చేసిన వైసీపీ ప్రభుత్వం పై తీవ్రంగా విమర్శించారు. 2014, 19వ సంవత్సరంలో తెదేపా ప్రభుత్వం దాదాపు 300 మంది పేద విద్యార్థులకు విదేశీ విద్యను అమలు చేసిందని వైసిపి ప్రభుత్వం దానిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో , పేద విద్యార్థులంతా తీవ్ర ఇబ్బందుల పాలయ్యారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు విదేశీ విద్యను విద్యకు నిధులు మంజూరు చేయాలని వారు విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సమైక్య రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎంకే నాగరాజు స్వామి, రామకృష్ణారావు తదితరులు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఇక ప్రతి సోమవారం 9 గం. నుండే...

# అర్జీలు స్వీకరణ

**: మండల తాసిల్దార్ జనార్దన్ రాజు**

**చిన్నగొట్టిగల్లు మార్చి 18 సూర్య న్యూస్ :** తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ల ఆదేశాల మేరకు ప్రతి సోమవారం 9 గంటల నుండి 1గంట వరకు పి.జి.ఆర్. ఎస్



లో ప్రజలు నుంచి వచ్చే అర్జీలు స్వీకరించబ డునని చిన్నగొట్టిగల్లు మండల తాహాశీల్దార్ జనార్దన్ రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు. మంగళవారం తాసిల్దార్ జనార్ధన్ రాజు స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకోవ డానికి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వస్తారని అన్నారు. ప్రతి సోమవారం 10గంటల కు అర్జీలు స్వీకరణ ప్రారంభమవుతున్నను ఈ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ప్రజల సౌకర్యం కోసం ఉత్తర్వు లను మార్పు చేస్తూ ఈ నెల 24వ తేదీ సోమవారం నుంచి ఉదయం 9గంటల నుంచి 1 గంట వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభించబడుతుందని అన్నారు. ఈ మార్పును గమనించి, ప్రజలు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ జనార్దన్ రాజు తెలిపారు.

### మత్తు పదార్థాలకు...

# దూరంగా మెలగాలి

**ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి**

**వేంపల్లె మార్చి18 సూర్య న్యూస్:** భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల నుంచి యువత దూరంగా మెలుగాలని ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి




అన్నారు. మంగళవారం ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో సే నో టూ డ్రగ్స్ పై అవగాహన ర్యాలీతో పాటు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి యువత అనేక ఒత్తిడిలకు గురవుతు న్నారని, వీరిలో మానసిక స్థిరత్వాన్ని పెంపొదించేందుకు, మత్తు పదార్థాల వాడకాన్ని తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు అవసరమన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణిలు డా.రత్నకుమారి, సుస్మీత లు మాట్లాడుతూ అడిక్షన్ కిల్స్-అవర్నేష్ హీల్స్ అంశంపై అవగాహన, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మత్తు పదార్థాలను పూర్తిగా నిరోధించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. యువతలో దీనిపై అవగాహన పెంచి, వీరి భవిష్యత్తును వెలుగులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమన్నారు. అవగాహన కార్యక్రమం నిర్వహించడం పట్ల డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవి కుమార్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.

### ఆలూరు యస్ఐ దిలీప్ కుమార్

# బదిలీని ఆపాలి - సిపిఎం

**ఆలూరు మర్చి 18 సూర్య న్యూస్ :** పట్టణంలోని స్థానిక కామ్రేడ్ జ్యోతి బసు భవన్ లో విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు కేపీ నారాయణ స్వామి, షాకీర్




మాట్లాడుతూ ఆలూరు లో ప్రజలకు అందుబాటులో ఉండి శాంతిభద్రతా లను పరిరక్షిస్తూ మండల కేంద్రంలో ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా కట్టడి చేయడంలో ముందున్నారు. ఈయన వచ్చి 5 నెలలు కూడా కాలేదు. ఎలాంటి బేధాభిప్రాయాలూ లేకుండా అందరికి న్యాయం చేసే వ్యక్తి , అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి అందరిలో చైతన్యం తీసుకోరావడానికి కృషి చేసారు అని వారు అన్నారు.ఇంకా ఈయన సేవలు ఆలూరు ప్రజలకు ఉంది. కావున ఈ బదిలీని వెంటనే ఆపాలని ఉన్నత అధికారులకు కోరుచున్నాము.ఈ సమావేశం లో కృష్ణ, విఠల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### హత్య కేసులో తప్పించుకు తిరుగుతున్న

# ఆరుగు ముద్దాయిలు అరెస్ట్

**మారణాయుధాలు స్వాధీనం పలుచుకున్న వేదయపాలెం పోలీసులు**

**నెల్లూరు మార్చి 18 సూర్య న్యూస్** వేదయపాలెం లో ఇటీవల జరిగిన హత్య కేసు తప్పించుకు తిరుగుతున్న ఆరు ఆరుగురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న



మారణాయుధాలు స్వాధీన పరుచుకు న్నారు. వేదయపాలెం పోలీసులు ఈ విషయంపై డిఎస్పి సింధు ప్రియా మంగళవారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.హత్య కు సంబంధించిన ముద్దాయిలు వివరాలను ఆమె ఈ విధంగా మీడియాకు తెలియపరిచారు.. శివ కృష్ణ సాయి సయ్యద్ కరిముల్లా, షేక్ మొహముద్దిన్ బాబా, గొలగమూడి పవన్,కోసూరు సాయి తేజ, ఫ్రాన్సిస్ ఆనికి రాజ్ ఆరుగురు కలిసి అరవ భూమి సుజన్ కృష్ణారెడ్డి అనే స్నేహితుడు మధ్య స్వల్ప విషయమై వివాదం చెలరేగిందని చెప్పారు. ఈ విషయంపై శివకుమార్ కృష్ణ సాయి చనిపోయిన అరవ భూమి సుజన్ కృష్ణారెడ్డి అతని ఇంటికి వెళ్లి అతనితో గొడవ పెట్టుకుని అతను మరియు అడ్డొచ్చిన అతని స్నేహితులను చంపుతానని బెదిరించినట్లు చెప్పారు. ఈ విషయంలో గొడవ తన ఇంటి వద్ద జరిగిందని భావించిన శివకుమార్ కృష్ణ సాయి అనుమానంతో తనను చంపేయాలని తన స్నేహితులైన సయ్యద్ కరిముల్లా, ఫ్రాన్సిస్ అనిక్ రాజ్, పథకం ప్రకారమే చంపేయాలని తన స్నేహితులు చెప్పినట్లు అంగీకరించడంతో 14. 3.24న సాయంత్రం మృతుడికి ఫోన్ చేసి తన ప్రియురాలు గురించి మాట్లాడేందుకు రమ్మని పిలిపించి సుమారు 7:30 గంటల ప్రాంతంలో అందరూ కలిసి కత్తులతో పొడిచి వెళ్లిపోయారన్నారు. మృతుడి తల్లి వేదయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు అని చెప్పారు ... కేసు దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ అడిషనల్ ఎస్పీ సౌజన్య సూచనలతో నెల్లూరు డిఎస్పి సింధు ప్రియా పర్యవేక్షణ లో ముద్దాయి యొక్క ఆచూకీ పై నిగా పెడుతూ వేదయపాలెం పోలీసులు అనుక్షణం ఈ కేసును చేదించే పనిలో పడి ఎట్టకేలకు ముద్దాయిలను అరెస్టు చేశారు.. ఈ ఆపరేషన్లో పాల్గొన్న వేదయపాలెం పోలీస్ రూరల్ మండలం వెంగళరావు నగర్ లోని పలగాని వద్ద ఆరుగురు అంతకులను అరెస్టు చేసి వారి వద్దనుండా హత్యకు ఉపయోగించిన కత్తులను స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి సింధు ప్రియా తెలిపారు.. ఈ కేసును చేదించిన వేదయపాలెం పోలీసులను వారు అభినందించారు.

# బాబు తీరుతో.. సీమ రైతులు బేజారు

**రాయలసీమ ఎత్తిపోతలకు సమాధి కడుతున్న చంద్రబాబు...సీమరైతుల కన్నీటి కష్టాలకు చంద్రబాబు అసమర్థతే కారణం**

**కేంద్ర సంస్థల ముందు నీటిహక్కులపై వాదనలను వినిపించడంలో విఫలం ...వైఎస్సార్సీపీ ఐటీ జిల్లా అధ్యక్షులు వై.రాజశేఖర్ రెడ్డి**

**గుంతకల్లు మార్చి 18 సూర్య న్యూస్ :** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కి సీఎంగా వైయస్ జగన్ శ్రీకారం చుడితే, చంద్రబాబు సమాధి కడుతున్నారని వైయస్ఆర్సీపీ అనంతపురం ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి మండిపడ్డారు. గుంతకల్లు పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సీమ రైతుల కన్నీటి కష్టాలకు చంద్రబాబు స్వార్థ రాజకీయ ప్రయోజనాలే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటి పంపకాల వ్యవహారంలో ఏపీకి కళ్ళముందే అన్యాయం జరుగుతున్నా కూడా తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని అసమర్థుడు చంద్రబాబని ధ్వజమెత్తారు.ఇంకా ఆయన ఏమన్నారంటే... చంద్రబాబు ఎప్పుడు సీఎంగా తీసుకుంటున్న నిర్ణయాలు రాయలసీమ రైతుల పాలిట శాపంగా మారుతున్నాయి. వైయస్ జగన్ సీఎంగా ఉండగా రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు, తాగు నీరు అందించాలనే ఆలోచనతో రాయలసీమ ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేశారు. నేడు చంద్రబాబు దానిని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారు. రాయలసీమ రైతులపై కక్ష తీర్చుకునేలా చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు తాను రాయలసీమ నుంచి వచ్చానని, 15 ఏళ్లు సీఎంగా చేశానని చెప్పుకోవడమే తప్ప, సీమ రైతాంగానికి మేలు చేసే చర్య ఒక్కటీ కూడా చేపట్టలేదు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి కూడా రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు ప్రయత్నించడం లేదు.

**రాయలసీమ ఎత్తిపోతలను అడ్డుకునేందుకు అడుగడుగునా కుట్రలు:-** రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో వైయస్ జగన్‌కి మంచిపేరొస్తుందనే ఈర్ష్యాద్వేషాలతో చంద్రబాబు రగిలిపోతున్నారు. పోలవరం, ఆల్మట్టి, ప్రాజెక్ట్‌ల విషయంలోనూ ఇలాగే రాజీ పడి రాష్ట్ర రైతాంగానికి తీరని అన్యాయం చేశాడు. హక్కుగా దక్కిన నీటిని వాడుకోవడానికే తెలంగాణ తరహాలోనే శ్రీశైలంలో 800 అడుగుల నుంచి రోజుకు 3 టీఎంసీల చొప్పున పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దిగువన కుడి ప్రధాన కాలువలోకి ఎత్తిపోసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రూ.3,825 కోట్ల వ్యయంతో 2020 మే 05 న రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్ట్‌ను నిర్మించేందుకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తద్వారా చెన్నైకి 15 టీఎంసీలు సరఫరా చేయడం, ప్రాజెక్టుల కింద 9.6 లక్షల ఎకరాలకు సాగునీరందించాలన్నది లక్ష్యం. ఈ నేపథ్యంలో రాయలసీమ ఎత్తిపోతల పథకంను అడ్డుకునేందుకు చంద్రబాబు అడుగడుగునా కుట్రలకు పాల్పడ్డాడు. ఎన్జీటీ (చెన్నై) బెంచ్‌లో తెలంగాణ ప్రాంతంలోని



రైతులతో టీడీపీ నేతలు అప్పట్లో రిట్ పిటిషన్ దాఖలు చేయించారు. దీనిపై విచారించిన ఎన్జీటీ పర్యావరణ అనుమతి తీసుకుని, ఎత్తిపోతల పనులు చేపట్టాలంటూ 2020 అక్టోబర్ 29న ఆదేశించింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు అవసరాలను సరిగ్గా వివరించక పోవడం, మొదటి నుంచి ప్రాజెక్ట్‌పై వ్యతిరేకతతో ఉన్న చంద్రబాబు నిర్లక్ష్య వైఖరి ఫలితంగా పనులు నిలిపివేయడంతో పాటు అక్కడి పరిస్థితిని పూర్వ స్థితికి తేవాలని కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ గతనెల 27న ఆదేశించింది.


**ప్రశ్నార్థకంగా మారిన రాయలసీమ ఎత్తిపోతల పథకం:-** 10 నెలల చంద్రబాబు పాలనలో రాయలసీమ ఎత్తిపోతల పథకం భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిపోయింది. మనకు హక్కుగా కేటాయించిన 44 వేల క్యూసెక్కుల నీటిని వాడుకుంటు న్నామని ఈఏసీ ఎదుట సమర్థంగా వాదనలు చేయలేక ప్రభుత్వం చేతులెత్తేసింది. శ్రీశైలం ప్రాజెక్టు నీటి మట్టం 798 అడుగుల్లోనే తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని తోడేస్తోంది. 800 అడుగులకు చేరగానే సాగుకు నీటిని విడుదల చేసుకుంటున్నారు. అయినా కూడా చంద్రబాబు ప్రభుత్వం దీనిపై ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకుండా చోద్యం చూస్తూ కూర్చుంది. రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచే ఏపీ వాటాకు దక్కాల్సిన నీటిని కూడా తెలంగాణకు యథేచ్ఛగా వినియోగంచుకుంటూ వస్తోంది. ప్రారంభంలోనే దీనిని అడ్డుకునేందుకు ఆనాటి చంద్రబాబు సర్కార్ గట్టిగా ప్రయత్నించి ఉంటే నేడు ఇటువంటి దుస్థితి ఏర్పడేది కాదు. చంద్రబాబు చేతకానితనం వల్ల శ్రీశైలంలో 880 అడుగుల గరిష్టస్థాయికి నీటిమట్టం చేరితే తప్ప పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కి 44 వేల క్యూసెక్కుల నీటిని తరలించలేని పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర రైతుల సాగునీటి అవసరాలపై ఏనాడైనా చంద్రబాబు దృష్టిసారించి ఉంటే కరువుసీమకు సాగునీరు ఎంత విలువైందో అర్థమయ్యేది.

**హక్కుగా లభించే నీటి కోసమే రాయలసీమ ఎత్తిపోతలు:-** శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి న్యాయంగా ఏపీకి హక్కుగా వాడుకునే నీటి కోసమే ఆనాడు వైయస్ జగన్ సర్కార్ రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. చంద్రబాబు ప్రభుత్వం కూడా ఆ మేరకు మా వాటా నీటిని హక్కుగా వాడుకుంటామని, పర్యావరణ అనుమతులు వచ్చేలోపు ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తామని గట్టిగా వాదించి ఉంటే మనకు తీర్పు అనుకూలంగా వచ్చు ఉండేది. కానీ ప్రాజెక్టు పూర్తయితే ఎక్కడ వైయస్ జగన్‌కి పేరొస్తుందోననే కుట్రతో చంద్రబాబు రైతుల జీవితాలను పణంగా పెట్టారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను బేఖాతర్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులను కొనసా గించింది. 2014-19 మధ్య ఓటుకు కోట్లు కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు వారికి సాగిలాపడిపోయి కృష్ణా జలాలకు సంబంధించి రాష్ట్ర హక్కులను హరిస్తున్నా కిమ్మనకుండా ఉండిపోయాడు. కేసు నుంచి బయటపడేస్తే చాలన్నట్టు వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టాడు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా చెన్నైకి నీటిని సరఫరా చేయాలంటే తెలుగుగంగ ప్రధాన కాలువపై ఉన్న వెలిగోడు రిజర్వాయర్ (9.5 టీఎంసీలు), సోమశిల (17.33 టీఎంసీలు), కండలేరు (8.4 టీఎంసీలు) రిజర్వాయర్‌లలో మొత్తంగా కనీసం 35.23 టీఎంసీలు నిల్వ ఉండాలి. అప్పుడే చెన్నైకి 15 టీఎంసీలను సరఫరా చేయడానికి అవకాశం ఉంటుంది. దీనికి తోడు రాయలుసీమలోని దుర్భిక్ష ప్రాంతాలకు తాగునీటి కోసం 8.6 టీఎంసీలు వెరసి 58.83 టీఎంసీలు శ్రీశైలం నుంచి తరలించాలని ప్రభుత్వానికి జల వనరుల శాఖ అధికారులు ప్రతిపాదించింది. ఆ మేరకు అధికారులు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు రామరంగా రెడ్డి, గోపాల్ రెడ్డి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో...

# ప్రపంచ రీ సైక్లింగ్ దినోత్సవం

**కాకినాడ బ్యూరో మార్చి 18 సూర్య న్యూస్ :** స్థానిక ప్రతాప్ నగర్ వద్ద ఉన్న రూబెన్ దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన ప్రపంచ రీ సైక్లింగ్ దినోత్సవం సంధర్భంగా నర్సింగ్ విద్యార్థుల కు రీ సైక్లింగ్ పైన అవగాహన కల్పించారు. ఈ





సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ" గ్లోబల్ వార్మింగ్, గ్రహం మీద మన చెడు అలవాట్ల వలన గలిగిన చెత్తను అరికట్టకపోతే భూమి వచ్చే దశాబ్దాన్ని చూడటానికి జీవించకపోవచ్చని వార్షిక నివేదికలు అంచనా వేస్తున్నాయని వాతావరణ మార్పుల వల్ల కాలుష్య ముప్పు పొంచి ఉండటంతో సహజ వనరులు ముప్పు కూడా పొంచి ఉన్నాయని అన్నారు. గత దశాబ్ద కాలంగా అత్యంత తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని ఇది ప్రకృతి వినాశనాన్ని మాత్రమే కాకుండా ఆర్థికంగా కూడా తీవ్రమవుతుందని తెలిపారు. మన గ్రహం మరియు ప్రాణాలను కాపాడటానికి మనం గణనీయమైన మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం మార్చి 18 గ్లోబల్ రీసైక్లింగ్ డే జరుపుకుంటామని వార్తాపత్రికలు, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు, తృణధాన్యాల పెట్టెలు మరియు పాల డబ్బాలు అనేవి రోజువారీ పునర్వినియోగపరచదగిన సాధారణ వస్తువులలో కొన్ని మనం సాధారణంగా పారవేసే వస్తువులను రీసైక్లింగ్ చేయడానికి కృషి చేస్తే మనం భూమిపై మరియు మన జీవితాలను మరింత లోతైన రీతిలో ప్రభావితం చేయవచ్చని అన్నారు.గాజును నిరంతరం రీసైకిల్ చేయవచ్చనిగాజును దాని సమగ్రతను కోల్పోకుండా లేదా దాని నాణ్యతను మార్చకుండా నిరంతరం రీసైకిల్ చేయవచ్చని అన్నారు.ప్రతి టన్ను రీసైకిల్ చేసిన వార్తాపత్రికలతో 17 చెట్లు కాపాడబడతాయని ఇది గ్రీన్‌హౌస్ మరియు నీటి కాలుష్య కారకాలను తగ్గిస్తుందని శక్తిని ఆదా చేస్తుందని మరియు బొగ్గు, చమురు మరియు సహజ వాయువు వంటి శిలాజ ఇంధనాలను మండించడం ద్వారా ప్రేరేపించబడిన వాయు కాలుష్యాన్ని తగ్గిస్తుందని ఇది అత్యధిక మొత్తంలో శక్తి ఉత్పత్తికి ఎంతో దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో డా శ్రీవల్లి, డా ఏరూషా, లీలా,విద్యార్థులు పాల్గొన్నారు.

### నిరుపేదలకు భూమిదకెవరకు ఎర్ర జెండా చేతబట్టి అలుపెరుగని

# పోరాటాలు కొనసాగిస్తాం

**భూ పోరాటాలకు సిద్ధం కండి.... పండు గోల మణి**

**రైల్వే కోడూరు మార్చి 18 సూర్య న్యూస్:** గుంటూరు జిల్లా మల్లయ్య లింగం సిపిఐ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో జరిగిన




రాష్ట్ర జనరల్ కౌన్సి ల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగినది, ఈ సమావేశానికి రాష్ట్ర రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎక్స్ ఎమ్మెల్సీ కామ్రేడ్ జల్లి విల్సన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆవుల శేఖర్ , డ్యూటీ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ ఆర్ వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరైనా, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండు గోల మణి మాట్లాడుతూ, అన్నమయ్య జిల్లాలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలల కాలం గడచిక ముందే నిరుపేదలకు దక్కవలసిన ప్రభుత్వ భూములను దౌర్జనంగా రెవెన్యూ అధికారులకు ముడుపులిచ్చి ఆక్రమించుకొని దర్జాగా అనుభవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే రాష్ట్ర నాయకత్వం షో ర్యాతీసుకొని రైల్వే కోడూరు నియోజవర్గంలో తో పాటు అన్నమయ్య జిల్లాలో నిరుపేదల పక్షాన నిలబడి భూ పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని ఉంటే భూమిలో ఉంటాం లేదంటే జైలుకైనా సిద్ధమేనని ఆయన అన్నారు, ఈ భూపోరాటాలకు రాష్ట్ర నాయకత్వం పూర్తిస్థాయిలో పాల్గొని మాకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి ఎం జి రామయ్య, మల్లిక రమణయ్య, లక్ష్మయ్య, రాజు, తో పాటు రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు,కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రసాయనిక ఎరువులు వద్దు సేంద్రియ ఎరువులు ముద్దు

**సి.బెళగల్ మార్చి 18 సూర్య న్యూస్** మండలంలోని తిమ్మం దొడ్డి సంఘాల గ్రామాలలో వినూత్న అగ్రిటెక్ వారు సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినూత్న ఆగ్రోటెక్ మార్కెట్ డెవలప్మెంట్ ఆఫీసర్ కే కిరణ్ కుమార్ రైతు అవగాహన సదస్సును ఏర్పాటుచేసి సేంద్రియ ఎరువుల గురించి మాట్లాడుతూ పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి.రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి.ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు,జీవన ఎరువులు గురించి వివరించారు.సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు,యోధ సిఎంఎస్



జీవన్ గోల్డ్,రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్,గ్రో హై లిక్విడ్,డెల్టాప్రో,తులిప్,యువరాజ్,డైనమైట్,జనని, ట్రిగర్ %××%, టర్బో %××%, కేజీఎఫ్6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ ,రత్నా,పృధ్వీరాజ్, తిరంగా,నైట్స్, త్రిలోక్,ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్,అవనీ గోల్డ్,అవనీ జింక్ ప్లస్ (జి33%ఎస్15%),అవనీ న్యూట్రిసోల్ (కేఎంఎస్-22.18.20),అవనీ కాబన్,అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) ,అవనీ సీ గోల్డ్ (లిక్విడ్),అగ్ని,విభా ప్లస్, వాల్ట్,ధన్వి ,వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జిఎం శ్రీనివాస రెడ్డి,మరియు ఎఎస్ఎం లింగన్న, ఎఫ్ఎ నాగేష్,గిడ్డయ్య, కె.కిరణ్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 19 మార్చి, 2025

## పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

**చాగల్లు మార్చి 18 సూర్య న్యూస్ :** పశువైద్యశాల ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు బ్రూసెల్లోసిస్ వ్యాధుల నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని మంగళవారం కొవ్వూరు



డివిజన్ ఉప సంచాలకులు డా. ఎస్. సత్యనారాయణ, సహాయ సంచాలకులు డా. ఏ. వెంకటరెడ్డి సందర్శించారు గాలికుంటు వ్యాధి పశువుల్లో వైరస్ ద్వారా వ్యాప్తి చెంది వ్యాధి సోకిన పశువులు బలహీనపడడం, 104-108 జ్వరంతో నోరు, నాలుక వద్ద బొబ్బలు ఏర్పడి మేత మేయకపోవడం ఎద్దులలో పని సామర్థ్యం తగ్గడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు డివిజన్ ఉప సంచాలకులు ,సహాయ సంచాలకులు లతో పాటు సహాయక సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఆలూరు అభివృద్ధి...

## కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**ఆలూరు (రూరల్) మార్చి 18 సూర్య న్యూస్:** ఆలూరు అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జి వీరభద్ర గౌడ్ తనయుడు యువ నాయకుడు గిరి మల్లేష్



గౌడ్ అన్నారు. ఈ సంధర్భంగా మంగళవారం స్థానిక ఆలూరు పట్టణంలోని ఆర్డబ్ల్యూఎస్ ఆఫీస్ ముందు ఉన్న ప్రధాన రహదారికి వారు తారు రోడ్డు వేయటానికి ప్రణాళికలు వేసి, రహదారి నిర్మించేలా చేసి నేడు తారు రోడ్డు పనులను ప్రారంభించారు. అలాగే ఆలూరు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అలాగే మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెడతామని అన్నారు. తారు రోడ్డు పనులు ప్రారంభం చేయడంతో పట్టణంలోని ఆటో డ్రైవర్లు, వ్యాపారస్తులు,ప్రయాణికులు ఆలూరు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సూరి,రాము, నరసప్ప,వన్నూర్ వలి తదితరులు పాల్గొన్నారు.

### మామిడి రైతులకు అధిక దిగుబడులకు

## యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం

మామిడి రైతులకు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్త దీప్తి, ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్

**రుద్రవరం మార్చి 18 సూర్య న్యూస్** మండల కేంద్రం రుద్రవరంలోని బెస్త కాలనీలో మంగళవారం మామిడి రైతులకు నాణ్యమైన అధిక దిగుబడులు సాధించే యాజమాన్య



పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహానంది ఉద్యానవన పరిశోధన శాస్త్రవేత్త దీప్తి మాట్లాడుతూ మామిడి పండ్ల ఉత్పత్తిలో మన రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో ఉందని, పండ్ల తోటలలో సుమారు 68 శాతం విస్తీర్ణం మామిడి తోటలే సాగు చేస్తున్నారని, కాయల పెరుగుదల దశలో వచ్చే అకాల వర్షాల వలన చీడపీడల ఉధృతి ఎక్కువ కాయలు వాణిజ్యపరంగా నాణ్యత విలువలను కోల్పోతున్నాయని తెలిపారు. మామిడి సాగులో దిగుబడి క్షీణచడానికి మామిడి చెట్లు పెద్దవిగా ఉండి ప్రతి సంవత్సరం కొమ్మలు కత్తిరింపు చేయకపోవడం, చెట్లు వయసు పైబడి క్షణ దశలో ఉండడం, సరైన పోషకాలు తగు పాళ్లలో చెట్లకు అందించకపోవడం, కేవలం రసాయనిక ఎరువులను వాడడం, సూక్ష్మ పోషకాలు లోపించడం, సరైన నీటి యాజమాన్య పద్ధతులు పాటించకపోవడం, మందులను సకాలంలో వినియోగించకపోవడం లాంటి కారణాలవల్ల చీడపీడల ఉధృతి ఎక్కువై పంట నష్టం జరగడమే కాకుండా కాయ నాణ్యత క్షీనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూకా ఉద్యానవన శాఖ అధికారి ఎం. శ్రీధర్, హార్టికల్చర్ అసిస్టెంట్ ఫణీంద్ర, ఉపాధి హామీ ఈసి సుబ్బన్న, మామిడి సాగు చేసిన రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### నాటు సారా నిర్మూలనకు...

## సమష్టి కృషి అవసరం

: జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి18 సూర్య న్యూస్** నాటు సారా నిర్మూలనకు,ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సమిష్టి కృషి అవసరమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా అన్నారు.




మంగళవారం విజయవాడ శ్రీవాహిని కళాశాలలో జిల్లా స్థాయిలో నాటుసారా నిర్మూలన దిశగా నవోదయం - 2 కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీశా పాల్గొన్నారు. నాటుసారా నిర్మూలనకు ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటుచేసిన బస్సును జండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. నాటుసారా రహిత ఏపీగా ఉండేందుకు ప్రతి గ్రామంలో నిర్మూలన కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు. నవోదయం-2 పూర్తయ్యేసరికి రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో నాటుసారా నిర్మూలించి యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి.. ఇప్పటికే చాలా గ్రామాల్లో మార్పు వచ్చిందని ఇంకా ఎక్కడైతే నాటుసారా తయారుచేసి విక్రయిస్తున్నారో వారికి కూడా పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని, నాటుసారా కాయటం స్వచ్ఛందంగా వదిలేసిన యువతకి లోన్లు అందజేస్తామని, ఉపాధి కొనసాగిస్తున్న వారు మరల సారా జోలికి వెళ్లకుండా వారిపై కూడా దృష్టి పెడతామని కలెక్టర్ అన్నారు. ఇదే సమావేశంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ శ్రీనివాస చౌదరి మాట్లాడుతూ నాటుసారా నిర్మూలించి నాటుసారా రహిత జిల్లాగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా గ్రామ,మండల,జిల్లా స్థాయిలో నవోదయం-2 కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. అన్ని శాఖల అధికారులను సమన్యాయపరుస్తూ నాటుసారా నిర్మూలన విజయవంతం చేస్తామని శ్రీనివాస్ చౌదరి అన్నారు.

# కిడ్నాపర్ల ఆట కట్టించిన శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు

### ముగ్గురిని కిడ్నాప్ చేసిన కర్ణాటక ముఠా

### రూ.11, లక్షల నగదు ఇచ్చినా...మరో ఐదు కోట్లు డిమాండ్... 7 డుగురు అరెస్టు..3 తుపాకులు,7 తూటాలు

### రూ,1,50,000, నగదు.. రెండు వాహనాలతో పాటు ఒక కత్తి స్వాధీనం..వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వి.రత్న

**శ్రీ సత్యసాయి బ్యూరో మార్చి 18 సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ నేతృత్వంలో శ్రీ సత్య సాయి జిల్లా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కర్ణాటక ముఠా సభ్యుల నుండి ముగ్గురు వ్యక్తులను ప్రాణాలు కాపాడినట్లు జిల్లా ఎస్పీవి రత్న ఐపీఎస్ వెల్లడించారు కేసు వివరాలను ఇలా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన మీడియా సమావేశంలో పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు తో కలిసి ఎస్పీ వివరాలను తెలియజేశారు. ముద్దాయిలు :-సిద్దగంగప్ప,( 39)తండ్రి తిమ్మప్ప, తీగల కులం, హంత్రాస్ హళ్లి, పీవీసీ పైప్ వ్యాపారము, తుముకూరు జిల్లా కర్ణాటక రాష్ట్రం. (ఏ 1).రాజేష్, టి ఇ(33) తండ్రి ఈరన్న, కుర్గిస్ కులం, వ్యాపారం, కుంబర గడిగె గ్రామం, సోమవారపేట తాలూక, కొడగు జిల్లా, కర్ణాటక రాష్ట్రం(ఏ 2)..ఎన్.ప్రకాష్( 47) తండ్రి. నాగరాజు, వక్కలిగ కులం, హగాలగురి గ్రామం, సేంద్రియ పదార్థాల మార్కెటింగ్ వ్యాపారము, చిక్కబల్లాపూర్ జిల్లా కర్ణాటక రాష్ట్రం. (ఏ3). దక్షిణ మూర్తి,( 44) తండ్రి. శివరుద్రప్ప, లింగాయత్ కులం, కూలి, మార్కెట్ ఏరియా, తుమకూరు టౌన్ మరియు జిల్లా కర్ణాటక రాష్ట్రం. (ఏ 4).లక్ష్మన్న(49 ) తండ్రి. సిద్దప్ప, తీగల కులం, వ్యవసాయం, మనేనయకన హళ్లి, కొరటగేరే తాలూక, తుమకూరు జిల్లా కర్ణాటక రాష్ట్రం. (ఏ 5). రఘు( 31) తండ్రి. నారాయణస్వామి, కురబ కులం, వ్యవసాయం, మంచేపల్లి, చిక్కబల్లాపూర్ జిల్లా కర్ణాటక రాష్ట్రం. (ఏ 6). అనిల్ కుమార్. హెచ్ ఎం ( 42 ) తండ్రి. మరిలింగయ్య, వక్కలిగ కులం, వ్యాపారం, డోర్ నెం.36 1స్ట్, రాజరాజేశ్వరి నగర్, బెంగళూరు. కర్ణాటక రాష్ట్రం. (ఏ 7). అరెస్టు తేదీ ,17.03.2025 వ తేదీ సాయంత్రం 06.30 గంటలకు,అరెస్టు స్థలం కోడికొండ -శిరా హైవే(544-ఈ )రోడ్డు ప్రక్కన, వ్యవసాయ మార్కెట్ దగ్గర, మడకశిర మండలం. స్వాదీనం చేసుకున్న వస్తువులు : 1. 3 తుపాకులు, 7 తూటాలు, 2 వాహనాలు (టాటా నెక్సాన్ మారుతి ఓమ్ని వ్యాను, కత్తి -1,నగదు రూ. 1,50,000/- సెల్ ఫోన్ లు-7 కేసు పూర్వాపరాలు: మడకశిర మండలం, B.T.పల్లి గ్రామానికి చెందిన R.మను ఏ మనోహర్ అను అతను మధుగిరి తాలూక, పుట్టేనహళ్లి గ్రామం నందు అదృష్ట భైరవి అనే గుడిను కడుతూ అక్కడే నివసిస్తూ ఉండి అప్పుడప్పుడు అతని స్వంత గ్రామం కు అప్పడప్పుడు వచ్చి పోయేవాడని, ఇదే క్రమంలో పై తెలిపిన ముద్దాయిలు చెడు వ్యసనాలకు అలవాటుపడి, సులభముగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గుప్త నిధులు తీయడం ద్వారా డబ్బులు సులభముగా సంపాదించవచ్చు అని మధుగిరి తాలూకా, పుట్టేనహళ్లి గ్రామం నందు అదృష్ట భైరవి అనే గుడిని కడుతున్న %=%.మను ఏ మనోహర్ అను అతనికి ఎక్కువ మహిమలు ఉన్నాయని అతను అయితే గుప్త నిధులు తీయగలడని తెలుసుకొని ఇప్పటికీ 4 నెలల క్రితం పై తెలిపిన ముద్దాయిలు పుట్టేనహళ్లి గ్రామం, మధుగిరి తాలూకా నందు గల అదృష్ట భైరవి గుడి వద్దకు వచ్చి %=%.మను ఏ మనోహర్ అను అతనిని కలిసి మాకు తెలిసిన వారి యొక్క పొలం నందు గుప్త నిధులు ఉండినవి అని వాటిని బయటకు తీసి అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పగా అందుకు %=%.మను ఏ మనోహర్ అను అతను అందుకు ఒప్పుకోకపోగా ఈ విధంగా చేయడం తప్పు అని చెప్పినాడు. అంతట ముద్దాయిలు వారి పై నమ్మకం కలిగే విధంగా







%=%.మను ఏ మనోహర్ తో అదృష్ట భైరవి గుడి వద్ద పూజలు, సేవలు చేసుకొని ఉంటామని అతనిని నమ్మించి ఒప్పించినారు. %=%.మను ఏ మనోహర్ అను అతను చిన్న వయసులోనే అదృష్ట భైరవి అనే పెద్ద గుడిను కడుతూ అక్కడ ఎక్కువ ఆస్తిని,ఫార్చునర్ కారు కలిగి ఉండగా అతని వద్ద డబ్బులు ఎక్కువగా ఉన్నాయి అనే ఉద్దేశ్యంతో అతనిని కిడ్నాప్ చేసి అతని వద్ద నుండి ఎక్కువ డబ్బులు సులభముగా సంపాదించవచ్చు అని పథకం ప్రకారం ప్రణాళికా రచించుకొని %=%.మను ఏ మనోహర్ అను అతను 06.03.2025 వ తేదీ అతని స్వగ్రామ%శీ% మడకశిర మండలం, బిటి పల్లి గ్రామానికి వెళ్ళగా పై తెలిపిన ముద్దాయిలు అక్కడికి వెళ్ళి %=%.మను ఏ మనోహర్ ను అతనితో పాటు అతని డ్రైవరు మను ను, మనోహర్ అన్న రాకేశ్ ను ముద్దాయి -2(రాజేష్) యొక్క కారు టాటా నెక్సోన్ నెం: కే ఏ 02 ఏం టి 5172 లో వారిని కిడ్నాప్ చేసి అక్కడి నుండి బయలుదేరి మధుగిరి లో ఉన్న మనోహర్ యొక్క ఆఫీసు లోనికి వెళ్ళి %=%.మను ఏ మనోహర్ ను డబ్బులు ఇవ్వమని బెదిరించగ దానికి అతను ఒప్పుకోక పోగా, ముద్దాయి -2 తనతో ఉన్న తుపాకి తో అదృష్ట భైరవి గుడియొక్క ఆఫీసు నందు గల కిటికీ ద్వారా ఒక రౌండ్ కాల్పులు జరిపి వారిని బయబ్రాంతులకు గురి చేసి, ప్రాణభయం కలిగించి బలవంతంగా అక్కడి నుండి కర్ణాటక రాష్ట్రం, కొడుగు జిల్లా కు వారిని తీసుకొని వెళ్ళి అక్కడ పశ్చిమ కనుమాల్లోని కొండలలో ముద్దాయి రాజేష్ (ఏ -2) యొక్క ఏకాంత గృహం లో నిర్భందించి వారిని కట్టెలతో, ఐరన్ రాడ్ తో కొట్టి గాయపరిచి వారిని తుపాకులతో బెదిరించి డబ్బులు తీసుకురామన్నగా వారికి బయపడి %=%.మను ఏ మనోహర్ అను అతని అసిస్టెంట్ రవి సహాయంతో.మను ఏ మనోహర్ యొక్క బంగారమును అమ్మి 11 లక్షల రూపాయలను ముద్దాయిలకు ఇచ్చినాడు తరువాత రవి అను అతను %=%.మను ఏ మనోహర్ కు చెందిన ఫార్చునర్ కారు తీసుకొని అక్కడికి వెళ్ళగా ముద్దాయిలు రవిని, కారు ను కూడా వారితో పాటు బంధించినారు. తరువాత 13.3.2025 న మనోహర్ ఇచ్చిన డబ్బులు సరిపోనందున ఇంకా 5 కోట్లు డబ్బులు ఇవ్వాలని వారు ఒత్తిడి చేసి %=%.మను ఏ మనోహర్ ను బెదిరించి తనని విడుదల చేసి, మిగిలిన వారిని ఇరబండించుకొని, మనోహర్ ని తన ఆస్తిని అమ్మి అడిగిన మొత్తం డబ్బులు 4 రోజుల లోపల తీసుకొని రావాలని లేనిచో మనోహర్ యొక్క అన్నని, ఇతరులను చంపేస్తాము అని బెదిరించి మనోహర్ ని పంపగా, మనోహర్ 14.03.2023 వ తేదీ మధ్యానం అతని యొక్క గ్రామానికి వచ్చి జరిగిన విషయం వారి యొక్క తల్లిదండ్రులకు చెప్పి అక్కడి నుండి గుడిబండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. గుడిబండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకున్న అనంతరం . ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు, వెంటనే ఎస్పీ ముఠా సభ్యుల చెరలో ఉన్న ముగ్గురు వ్యక్తుల ప్రాణ రక్షణ దృష్ట్యా ఎస్పి స్వయం పర్యవేక్షణలో, ప్రత్యేక పోలీస్ బలగాలని రంగంలోకి దింపారు. టెక్నాలజీ సహాయంతో డిఎస్పీ పెనుకొండ , వై వెంకటేశ్వర్లు సమక్షంలో సీఐ మడకశిర సర్కిల్ ఏ రాజ్ కుమార్, గడిబండ ఎస్ ఐ రాజాకుల్లాయ్యప్ప,రోళ్ళ వీరంజనేయులు,స్పెషల్ ఫోర్స్ ఆర్ ఐ వీరన్న, ఇతర పోలీస్, టెక్నికల్ సిబ్బంది తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, టెక్నాలజీ సాయంతో ముద్దాయిల కదలికలపై దృష్టి పెట్టి బందీలకు ప్రాణహాని జరగకుండా, సమాయస్ఫూర్తితో వ్యవహరించారు. పిర్యాది ద్వారా ముద్దాయిలను బందీలతో మడకశిర పట్టణ శివారుకి రమ్మనగా 17.03.2025 న ముద్దాయిలు, బందీలతో 2 వాహనాలలో తుపాకులు ఇతర మారణాయుదాలతో ఆయుదాలతో వచ్చి పిర్యాది వద్ద నుండి డబ్బులు కొరకు కోడికొండ %-%శిరా హైవే రోడ్డు ప్రక్కన, వ్యవసాయ మార్కెట్ దగ్గర, మడకశిర పట్టణం వచ్చి ఉండగా, 17.03.2025 సాయంత్రం 06.30 న ఆయుదాలతో ఉన్న ముద్దాయిలను, అరెస్టు చేసి వారి వద్ద ఉన్న 3 బాదితులను సురక్షితంగా విడిపించారు , 7 మంది ముద్దాయి లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మొత్తం 1,50,000/- రూపాయలు, 3 తుపాకులు, 7 తూటాలు, 2 వాహనాలను, 1 కత్తి మరియు 7 సెల్ ఫోన్ లను స్వాదీనం చేసుకున్నారు. అభినందించిన ఎస్పీకేసును ఛేదించడం లో చాకచక్యంగా వ్యవహరించిన పెనుకొండ డీఎస్పీ వెంకటేశ్వర్లుని, మడకశిర సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ ని, గుడిబండ ఏస్ ఐ రాజా కుల్లాయప్ప,ఎస్ ఐ వీరంజనేయులు,ఆర్ ఎస్ ఐ వీరన్న, మరియు ఇతర పోలీస్, స్పెషల్ ఫోర్స్ సిబ్బంది, టెక్నికల్ టీం చంద్ర, 22 మందికి సిబ్బందికి సత్యసాయి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రత్న అభినందించి నగదు రివార్డులను అందజేశారు. విలేకరుల సమావేశంలో ఎస్పీ తో పాటు పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు, మడకశిర సిఐ రాజ్ కుమార్, ఎస్ఐలు రాజకుల్లయప్ప, వీరాంజనేయులు, వీరన్న, పాల్గొన్నారు.

### మున్సిపల్ కార్మికులను వెంటనే....

## పర్మినెంట్ చేయాలి

**జగ్గయ్యపేట మార్చి18 సూర్య న్యూస్ :** మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని




డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణ మున్సిపల్ కార్మికులసమావేశం పాత మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఎన్సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆప్కాస్ రద్దు చేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఆప్కాస్ ను ఏర్పాటు చేసింది. కాంట్రాక్టు వ్యవస్థని రద్దు చేసింది మరలా ఈ ప్రభుత్వం కూడా కాంట్రాక్టర్ల చేతిలో పెడితే దోపిడీకి తెరలేపడమే అన్నారు. గతంలో కార్మికులకు కాంట్రాక్టర్లు వేతనాలు సక్రమంగా ఇవ్వకుండా పిఎఫ్,ఇఎస్ఐ సౌకర్యాలు సక్రమంగా కట్టని పరిస్థితి ఉండేది. పని నుండి కార్మికులను తొలగించేవారన్నారు. ఇంజనీరింగ్ వాటర్ వర్క్స్ కార్మికులకు నైపుణ్యాన్ని బట్టి వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మ్యున్సిపల్ వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు పారా యలకమ్మ, సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, నాయకులు ఎస్.ప్రణయ్, మ్యున్సిపల్ కార్మికులు బుజ్జి, సమాధానం తదితరులు పాల్గొన్నారు.

## రాజగోపురం నిర్మాణానికి విరాళాల వెల్లువ

రాజానగరం కు చెందిన భక్తులు రూ. 5 లక్షల విరాళం

**పెదపూడి మార్చి 18సూర్య న్యూస్:** పెదపూడి మండలం గొల్లల మామిడాడ సూర్యనారాయణపురం లో గల శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి



రాజగోపురం నిర్మాణం నిమిత్తం ఆలయ వ్యవస్థాప కులు నల్లమిల్లి సూర్యనారా యణ రెడ్డి అల్లుడు రాజా నగరంకు చెందిన సత్తి శ్రీనివాసరెడ్డి మోహిని వరలక్ష్మి దంపతులు వీరి కుమారులు భాస్కర్ సత్యనారాయణరెడ్డి, హిమజ, అర్జున్ కృష్ణారెడ్డి, గోపి సురేందర్ రెడ్డిలు రూ. 5 లక్షలు , కొప్పవరంకు చెందిన కర్రి వెంకట్ రెడ్డి సురేఖ దంపతులు రూ. 1 లక్ష, గొల్లల మామిడాడ కు చెందిన పులగం సత్యనారాయణ రెడ్డి పార్వతి దంపతులు రూ 1 లక్ష రూపాయలు విరాళంగా ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నల్లమిల్లి పద్మనాభ సత్యనారాయణ రెడ్డి, నల్లమిల్లి మోహన రామ గంగాధర రెడ్డి లకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆరవిల్లి రఘు రామాచార్యులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రాజగోపురం నిర్మాణ నిమిత్తం భక్తులు విరాళాలు అందించి సహకరించాలని ఆయన కోరారు.

# ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపండి

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయ అధికారులు

**రుద్రవరం మార్చి 18 సూర్య న్యూస్** ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు ముగ్గు చూపాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం మండలంలోని తిమ్మనపల్లె , హరినగరం గ్రామాలలో నిర్వహిస్తున్నటువంటి పొలం పిలుస్తుంది కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వినియోగం రోజురోజుకు ఎక్కువ అవుతున్నందువలన ఎరువుల వినియోగాన్ని తగ్గించే దిశగా రైతులు వివిధ కార్యక్రమాలలో పాల్గొని వ్యవసాయ అధికారులు చెప్పే సూచనలు పాటిస్తూ రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. అదేవిధంగా సొంత భూమి కలిగిన ప్రతి ఒక రైతు రైతు విశిష్ట గుర్తింపు నెంబర్ కొరకు రైతు సేవ కేంద్రాలకు వెళ్లి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీసి ఎన్ఎఫ్ జిల్లా అధికారి నరేంద్రా రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంలో సుస్థిర దిగుబడులు



సాధించుటకు గాను ప్రకృతి వ్యవసాయమే మార్గం అని సూచించారు. నేల ఆరోగ్యంతో పాటు పంటల ఆరోగ్యం అలాగే ప్రజల ఆరోగ్యం కాపాడుకునేందుకు ప్రకృతి వ్యవసాయం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు, ప్రతి రైతు తనకున్న పొలంలో కొంత భాగమైన ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించుటకు ముందుకు రావాలని తెలిపారు ఉత్సాహవంతమైన వారికి తగిన శిక్షణ కూడా ఇస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రామ్మోహన్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలోని చాలామంది రైతులు విత్తనోత్పత్తి కొరకు పంటలు పండించటము అన్నది చాలా సంతోషదాయకమని ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేసి మిగిలిన గ్రామ రైతులందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రుద్రవరం మండల వ్యవసాయ అధికారి సుమతి విస్తరణ అధికారులు రాజు, ఫహీమా తబస్సుమ్, రైతు సేవ కేంద్రాల సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ లపై అత్యాచారాల నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

## బాధితులకు ఈ ఏడాది 2.97 కోట్లు కంపెన్సేషన్ చెల్లింపు: జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్

**నెల్లూరు మార్చి 18 సూర్య న్యూస్** ఎస్ సి, ఎస్ టి లపై వివక్ష, హింస, అణచివేత వంటి అమానుష చర్యలను నిరోధించేందుకు ఉద్దేశించిన చట్టాన్ని జిల్లాలో కఠినంగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఎస్పీ కృష్ణకాంత్ తో కలసి కలెక్టర్ జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ముందుగా కమిటీ సభ్యులు మురళీ కృష్ణ యాదవ్, ప్రవల్లిక, శ్రీరాములు, ప్రభాకర్, సాయి ప్రసాద్, మాట్లాడుతూ జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు శిధిలావస్థలో ఉన్నాయని, వాటిని పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వసతి గృహాల్లోని పిల్లల చేత పనులు చేయిస్తున్నారని, గతంలో బుచ్చి వసతి గృహంలో జరిగిన అవకతవకలపై చర్యలు లేవని, నెల్లూరు నగరంలో అంబేద్కర్ భవన్ నిర్మాణం పురోగతిలో లేదని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. అలాగే ఏదైనా సమస్యపై కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్ కు వెళితే ఆయా కేసుల వివరాలు అందించడం లేదని, అలాగే కేసులను వాదించటంలో పబ్లిక్ ప్రాసెక్యూటర్ సరిగా స్పందించే విదంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కేసులకు హాజరయ్యే వారికి రవాణా భత్యం చెల్లించాలని, అలాగే పోలీసులు చార్జిషీట్లు వేయకపోవడంతో ఎక్కువకాలం జైలు జీవితం గడపాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా ఎస్టీలకు ఆధార్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని సమావేశం లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు పర్యవేక్షణ కమిటీ






సమావేశంను ప్రతి మూడు నెలలకొకసారి తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. అంతకంటే ముందుగానే డివిజన్ స్థాయిలో కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా వసతి గృహాల్లోని పిల్లలతో వివిధ రకాల పనులు చేయిస్తున్న వార్డెన్లు, ఇతర ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని, క్రిమినల్ కేసులు సైతం నమోదు చేయవచ్చన్నారు.. అలాగే ఎస్ టి లకు ఆధార్ కార్డులు ఇప్పించేందుకు మండలాల వారీగా ప్రత్యేక కార్యచరణ రూపొందించామని, తోట పల్లి గూడూరు మండలంలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా 450 కార్డులు ఇవ్వగలిగామని ,ఇతర మండలాలలో కూడా ఇదే తరహాలో డ్రైవ్ చేపట్టి త్వరలో ఆధార్ కార్డు లేని ఎస్సీ ఎస్టీలకు ఆధార్ కార్డులు అందజేస్తామన్నారు. అదేవిధంగా 2024-25 లో ఆర్థిక సంవత్సరంలో 146 మంది ఎస్సీ, ఎస్ టి భాధితులకు 2 కోట్ల 63 లక్షల నష్టపరిహారం అందించామని, మరో 24 మందికి 28 లక్షల ఇరవై ఐదు వేలు చెల్లింపులు చేసేందుకు ప్రక్రియ పూర్తి అయిందని,మరో 8 లక్షలు చెల్లింపు చేయవలసి ఉందన్నారు. జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుల వివరాలను అన్ని పోలీసు స్టేషన్ లకు, తహసీల్దార్ కార్యాలయాలకు పంపించాలని సూచించారు. సభ్యులు వసతి గృహాల నిర్వహణపై లేవనెత్తిన సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని సోషల్ వెల్ఫేర్ డి డి కు సూచించారు. జిల్లాలో నమోదైన కేసులు, తీసుకున్న చర్యలను జిల్లా ఎస్ పీ కృష్ణ కాంత్ సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ, డి ఆర్ ఒ ఉదయభాస్కర్ రావు, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, ఆర్ డి ఒ లు సన్నీ వంశీ కృష్ణ,అనుష పోలీసు అధికారులు , అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఇద్దరు వ్యక్తుల మృతి



**రైల్వే కోడూరు మార్చి 18 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి మండల పరిధిలోని పుట్టుక వారి పల్లి గ్రామా నివాసి యద్దయ్య కుమారుడైన బియ్యాల రామ్మోహన్ మరియు బొంత వారి పల్లి గ్రామానికి చెందిన జవాది లక్ష్మయ్య ఇద్దరు వ్యక్తులు గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించిన విషయం తెలుసుకున్న ఓబులవారిపల్లి సర్పంచ్ నూక పాపన్న గారి జైపాల్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి భరోసానిచ్చారు.

# భూ రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించండి

**- ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**హొలగుంద మార్చి 18 సూర్య న్యూస్:** మండలంలోని చిన్నహ్యాట గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నికైన పెద్దహ్యాట గ్రామంలో జరుగుచున్న





రీసర్వే ప్రక్రియను గ్రామ సచివాలయం నందు ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మంగళవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా రీ సర్వే సంబంధించిన అంశా లపై తాసిల్దారు నిజాముద్దీన్, వీఆర్వో ప్రహల్లాద సర్వేయర్, సచివాలయసిబ్బంది, అధికారులతో కలిసి ఆయన చర్చించారు. అనంతరం మండలంలోని నెరణికి గ్రామంలో స్థానిక ప్రజలనుండి వచ్చిన వివాదాస్పద స్థలంపై ఉన్న ఫిర్యాదును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే ఉప తహశీల్దారు ముకుంద రావు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, మండల సర్వేయర్ (ఇన్చార్జి) బి.శ్రీనివాస నాయక్, ఈవోఆర్డి చక్రవర్తి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో పలు మండలాల్లో ఎస్ఐలను బదిలీ చేస్తూ

# ఎస్పీ ఉత్తర్వులు జారీ

**కర్నూలు బ్యూరో మార్చి 18 సూర్య న్యూస్:** జిల్లాలోని 11 మండలాల్లో ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మంగళవారం అక్కడి ఎస్ఐలను బదిలీ చేస్తూ ఉత్తర్వులను వెలువరించారు. ఇందులో భాగంగా వి ఆర్ లో ఉన్న జి.హనుమంత రెడ్డి ని కోసిగి పోలీస్ స్టేషన్కు, ఏ.రమేష్ బాబును కర్నూల్ వన్ టౌన్ యుపిఎస్ కు, హొలగుంద ఎస్సైగా పనిచేస్తున్న ఎస్.బాల నరసింహులును, మరియు కోసిగి ఎస్సై జి.చంద్రమోహన్ ను కర్నూల్ 3 టౌన్ యుపిఎస్ కు, నంద్యాల జిల్లా కొత్తపల్లి మండల ఎస్సై ఎం.కేశవ ను నందవరం మండలానికి, నందవరం మండలంలో ఎస్సైగా పనిచేస్తున్న వి. శ్రీనివాసులను కర్నూలు డిసిఆర్బికి, కర్నూలు 3 టౌన్ యుపిఎస్ లో పనిచేస్తున్న ఎస్సై మన్మధ విజయ్ ను వి ఆర్ మరియు కర్నూలు మరియు ఆస్పరి యుపిఎస్ కు అటాచ్మెంట్ చేశారు. అలాగే డి.ఎస్.బి కర్నూలుగా పనిచేస్తున్న ఎస్సీ మల్లికార్జున ను జొన్నగిరి పిఎస్ కు, జొన్నగిరి పిఎస్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆర్ జయశేకర్ ను ఆదోని త్రీ టౌన్ యుపిఎస్ కు, హొళగుంద పిఎస్ నందు పి ఎస్ ఐ గా ప్రస్తుతం డీఎస్బీ కర్నూలులో ఉన్న షేక్ మహబూబ్ బాషాను ఆలూరు పిఎస్ కు, ఆలూరు పిఎస్ లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న జి దిలీప్ కుమార్ కు హొళగుంద పిఎస్ కు బదిలీ చేస్తూ ఆదేశాలను జారీచేసినట్లు పోలీసు వర్గాలు ఓ ప్రకటనలో వెల్లడించాయి.

### రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన

# మండల వ్యవసాయ అధికారి

**సి.బెళగల్ మార్చి 18 సూర్య న్యూస్** మండలంలోని మండల వ్యవసాయ కార్యాలయం నందు పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్




కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు గురించి వివరించారు. ప్రస్తుతము ట్రాక్టర్లకు సంబంధించినటువంటి వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు ప్రభుత్వము 40 నుంచి 50 శాతం సబ్సిడీ తో రైతులకు అందిస్తున్నట్లు వ్యవసాయ అధికారి తెలియజేశారు. ట్రాక్టర్ సంబంధించిన పనిముట్లు మడకలు,నాగళ్ళు గుంటేక వంటి పరికరాలు మరియు తైవాన్ స్ప్రేయర్లు మరియు బ్యాటరీ స్ప్రేయర్స్ కూడా సబ్సిడీ రూపంలో ఇస్తుందని తెలియజేశారు .ఎవరైనా రైతులు తమరికి కావాల్సిన వారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్ర ఇన్చార్జిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది విహెచ్ఎ శశిదేవి, ఎంపీఇఓ సునంద రైతులు పాల్గొన్నారు.

### 44 డివిజన్ లో రు.72 లక్షలతో

# సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం

**అభివృద్ధి పనులను పరిశీలించిన టిడిపి నేత మైలవరపు దుర్గారావు**


**విజయవాడ మార్చి 18 సూర్య న్యూస్** : స్థానిక 44 డివిజన్ లో సుమారు 72 లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను తెలుగుదేశం నాయకులు



మైలవరపు దుర్గారావు మంగళవారం పరిశీలించారు. ఈ డివిజన్లోని పార్థసారథి వీధిలో అవుట్ ఫాల్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణం, యద్దనపూడి వారి వీధి, మువ్వల వారి వీధి, గంజి ఎల్లమందయ్య వీధి ప్రాంతాల్లో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై . సుజనా చౌదరి,విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ల మార్గదర్శకత్వంలో 44 డివిజన్ కార్పొరేటర్ రత్నకుమారి పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు డివిజన్ సమగ్ర అభివృద్ధి కోసం తాము కృషి చేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వపరమైన కార్యక్రమాలను ప్రజలకు చేరువు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డి ఈ పురుషోత్తం, ఏ ఈ రామకృష్ణ, సచివాలయం సెక్రటరీ హర్షిత, కాంట్రాక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్ఫలితాలకు ప్రత్యేక తరగతులు

**రైల్వే కోడూరు మార్చి 18 సూర్య న్యూస్:** 10వ తరగతి పరీక్షలు దగ్గర పడ్డాయన్న విషయం దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు సెలవు దినము అయినప్పటికీ వారికి ఎగ్జామ్స్



కు వచ్చే ముఖ్యమైన అనగా ఇంపార్టెంట్ క్యూస్షన్లకు ఆన్సర్లు చదివిస్తున్న చిన్న ఓరంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండిట్ గా పనిచేస్తున్న పాణ్యం నారాయణ ఆదివారం అన్న విషయం కూడా లెక్కచేయకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంతో ఆలోచించి విద్యార్థులు 10వ తరగతి విద్యలో ఫస్ట్ క్లాస్ లో రావాలన్న ఉద్దేశం దృష్టిలో ఉంచుకొని ఆయన అనగా పాణ్యం నారాయణ తెలుగు ఉపాధ్యాయులు ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మళ్లీ సాయంత్రం నుంచి రాత్రి 9 గంటల వరకు చిన్న ఓరంపాడు కమ్మపల్లి అర్చన వాడా లో ఉన్న విద్యార్థుల దగ్గర ఉండి చదివించడం జరిగింది. ఇది చూస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు మీలాంటి ఉపాధ్యాయులు మా పిల్లలకు దగ్గరగా ఉండి వారి భవిష్యత్తు కోసం ఎంతో పట్టుదలతో మా ఇళ్ళ వద్దకు వచ్చి మా పిల్లలకు చదివించడం రాని ఆన్సర్లు తెలియజేయడం మాకు ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పుకోదలిశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులువారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుడు పాణ్యం నారాయణ పాల్గొన్నారు.

### ఉచిత గుండె వైద్య శిబిరంలో పాల్గొన్న

# ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నాయకుడు నిడిమామిడి విష్ణు నారాయణ

**ధర్మవరం మార్చి 18 సూర్య న్యూస్** పట్టణం లో షిరిడి సాయిబాబా గుడికి సంబందించిన ఫంక్షన్ హాల్ లో 18వ తేదీ మంగళవారం రోజున జిల్లా ఎస్పీ రత్న కుమారి ఆధ్వర్యంలో



ధర్మవరం మండలం పోలీస్ శాఖవారి కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరం లో పాల్గొన్న ఫార్వర్డ్ బ్లాక్ యువ నాయకుడు ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జి నిడిమామిడి విష్ణు నారాయణ అనంతరం విష్ణు మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేసే పోలీస్ శాఖ వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అలోచించి జిల్లా ఎస్పీ రత్న కుమారి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయకం అని విష్ణు నారాయణ పేర్కొన్నారు. అదేవిదంగా కిమ్స్ సవేరా హాస్పిటల్ డాక్టర్స్ పోలీస్ వారికి గుండె వైద్య పరీక్షలు నిర్వహించి ఏదైనా సమస్య ఉంటే పోలీస్ వారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని తెలిపిన కిమ్స్ అవేర్ హాస్పిటల్స్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

### 19న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ...

# 25వ వార్షికోత్సవం

**గన్నవరం మార్చి 18 సూర్య న్యూస్:** ఈనెల 21వ తారీకు వీరవల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని 19వ తారీఖు బాబా వారికి విచ్చేసే భక్తులందరూ చేత పంచామృత అభిషేకం అష్టోత్తర శతనామావళి 20వ తారీకు సహస్ర పుష్పార్చన రాత్రికి ఉమామహేశ్వరపురం భజన సమాజం చే షిరిడి సాయి భజన 21వ తారీకు ఆలయ వార్షికోత్సవం రోజు ప్రత్యేక పూజలు కోడూరుపాడు భజన సమాజం చే భజన 11 గంటల నుండి షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన నిర్వహించడం జరుగుతుంది కావున భక్తులంతా కూడా బాబా వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించి షిరిడి సాయిబాబా కృపకు పాత్రులు అవుతారని వారు కోరారు.




### సమాజానికి తమ వంతు సేవ చేయాలన్న

# తలంపు అభినందనీయం

**సామాజికవేత్త సేవకుడు జూటూరు అబ్దుల్ రజాక్ కు ఘన సత్కారం**

**యాడికి మార్చి18 సూర్య న్యూస్:** మండలంలోని కోన రోడ్డు లో గల విశాలాక్షి ఖాది కార్యాలయములో సమాజానికి తమ వంతు సేవ చేయాలన్న తలంపు అభినందనీయమని



పీపుల్స్ హ్యూమన్ రైట్స్ జిల్లా సెక్రెటరీ గుండా నారాయణ స్వామి అన్నారు. మంగళవారం ప్రపంచ సామాజిక సేవ దినోత్సవ సందర్భంగా యాడికి లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సామాజికవేత్త సేవకుడు జూటూరు అబ్దుల్ రజాక్ ను పీపుల్స్ హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ నాగేంద్ర ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ్ సూచనలతో పీపుల్స్ హ్యూమన్ రైట్స్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఖాదీ మాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా గుండా నారాయణ స్వామి మాట్లాడుతూ సమాజంలో విభిన్న అవసరాలున్న ప్రజలను గుర్తించి వారికి స్వచ్ఛంద సంస్థలు అండగా నిలుస్తుండటం హర్షనీయమన్నారు. ఇలాంటి సేవలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీపుల్ సీమన్ రైట్స్ జాయింట్ సెక్రెటరీ కుండా లక్ష్మీనారాయణ, తాడిపత్రి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మార్కె మురళి,సెక్రెటరీ చింతా తిరుమలేష్,జాయింట్ సెక్రటరీ మూలింటి శివప్రసాద్, లింగం చంద్రశేఖర్, గుండా ఓబులేషు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలకు ఫర్నిచర్ బహుకరించిన ఫణిశ్రీ

**పెదపూడి మార్చి18 సూర్య న్యూస్:** అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లల మామిడాడ ద్వారపూడి కాశీరత్నం జిల్లా ప్రజా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల లో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచస్తున్న ఖండవిల్లి ఫణిశ్రీ తన తండ్రి వాడపల్లి శేషావతారం జ్ఞాపకార్థం సుమారు 25 వేల రూపాయల విలువచేసే ఎస్ టైపు కుర్చీలను ఉపాధ్యాయుల సౌకర్యార్థం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తి వెంకట్ రెడ్డికి అందజేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుల వారు మాట్లాడుతూ ఫణిశ్రీ తండ్రిగారైన శేషావతారం పెదపూడి గ్రామానికి చెందిన గాంధీ మెమోరియల్ గవర్నమెంట్ హై స్కూల్లో పనిచేసి స్వర్గస్తులైన విషయం విదితమే వారి జ్ఞాపకార్థం ఆయన కుమార్తె సంపర గ్రామానికి చెందిన ఖండవిల్లి ఫణిశ్రీ హనుమంతరావు దంపతులు ఈ ఫర్నిచర్ ను బహుకరించడం జరిగిందని అంతేకాకుండా వీరు గతంలో కాజులూరు ఉన్నత పాఠశాల మరియు రామచంద్ర పురం ఉన్నత పాఠశాలలో కూడా తండ్రి జ్ఞాపకార్థం అనేక విరాళాలు ఇచ్చిరని పుణ్య లోకాలకేగిన తన తండ్రి ఆత్మశాంతికి తండ్రి కి తగ్గ తనయిగా అయనపై గల అపార ప్రేమాభిమానాలతో ఈమె చేస్తున్న సేవాకార్యక్రమాలను ఈమె భర్త ఖండవిల్లి హనుమంతరావు ప్రోత్సహించడం చాలా గొప్ప విషయమని పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసారు. "కంటే కూతురునే కను " అను నానుడి ని



నిజం చేస్తూ అమరులైన తన తండ్రిని ప్రజల హృదయాలలో నిలిచేలా చేస్తున్న ఫణిశ్రీని పాఠశాల ఎస్ఎంసి ఎక్సఆఫీషియో సభ్యులు రెడ్డిబాబు మోటార్స్ అధినేత ద్వారంపూడి సుబ్బారెడ్డి, కొవ్వూరి రామిరెడ్డి (మురళి)పాఠశాల దాత సత్తి త్రినాధ రెడ్డి ఎస్ఎంసి ఛైర్పర్సన్ వల్లు రోషిణి,ఎస్ఎంసి సభ్యులు, కూటమి నాయకులు తమలపూడి శివరామారెడ్డి, జుత్తుక కృష్ణ సూర్యకుమారి దంపతులు, జుత్తుక సూరిబాబు, రావాడ నాగు, ద్వారంపూడి కాశీ విశ్వనాథరెడ్డి, ద్వారంపూడి వెంకటరెడ్డి, ద్వారంపూడి జగదీశ్వరరెడ్డి మరియు పలువురు గ్రామ పెద్దలు అభినందించారు.

### బిక్కవోలు పోలీస్ స్టేషన్ ఆవరణలో
# బహిరంగ వేలం



**బిక్కవోలు మార్చి 18సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు పోలీస్ స్టేషన్లో ఈనెల 20వ తేదీన ఉదయం 10 గంటలకు గతంలో అనేక కారణాలవల్ల జప్తు చేసిన వాహనాలను బహిరంగ వేలంపాట ద్వారా విక్రయించడం జరుగుతుందని స్టేషన్ ఎస్సై వి.రవిచంద్ర కుమార్ పాత్రికేయులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 మోటార్ వాహనాలు రెండు ఆటోలు ఒక కారు ఈనెల 20వ తేదీన బిక్కవోలు మండల రెవెన్యూ అధికారి సమక్షంలో జప్తు చేసిన వాహనాలను బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని దీనికి పూర్తి సమాచారం కోసం బిక్కవోలు పోలీస్ స్టేషన్ నందు సంప్రదించవలెనని ఆయన తెలియజేశారు.

### బలభద్రపురం పరిసర ప్రాంత వాసులకు
# విద్యుత్ అంతరాయం



**బిక్కవోలు మార్చి 18సూర్య న్యూస్:** బిక్కవోలు మండలం బలభద్రపురం సబ్ స్టేషన్లో కొత్తగా అదనపు 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయు నిమిత్తం ఈనెల 20వ తేదీ గురువారం నాడు ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బలభద్రపురం , కాపవరం, గంగలూరు పాకలు గ్రామాలు, వ్యవసాయ మరియు ఇండస్ట్రియల్ సర్వీసులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని కనుక వినియోగదారులు సహకరించవలెనని రాజమహేంద్రవరం రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్ వర్మ తెలియజేశారు.

### ఈవియం గోడౌన్లను పర్యవేక్షించిన...
# జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల మార్చి 18 సూర్య న్యూస్** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షించారు.





మంగళవారం టెక్కే మార్కెట్ యార్డ్ లోని ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్లకు వేసిన సీళ్లను, ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈవీఎంల గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. డిఆర్ఓ రాముమనాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, నంద్యాల తాసీల్దార్ ప్రియదర్శిని, ఎన్నికల విభాగపు తాసిల్దార్ జయప్రసాద్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులైన కాంగ్రెస్ తరపున సయ్యద్ రియాజ్ బాషా, వైయస్సార్సీపీ తరపున సాయిరాం రెడ్డి, టిడిపి తరపున శివరామిరెడ్డి, బిజెపి తరపున కసెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### అన్న క్యాంటీన్ ను పర్యవేక్షించిన
# జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా






**నంద్యాల మార్చి 18 సూర్య న్యూస్ :** నిరుపేదల ఆకలి తీర్చి పేద ప్రజలకు అండగా వుండే అన్నా క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల సముదాయంలో నున్న అన్నా క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఆహార పదార్థాలు ఇస్తున్నారా లేదా, ఉదయం అల్పాహారానికి ఎంత మంది వస్తున్నారు, మధ్యాహ్నం, రాత్రి భోజనాలకు ఎంతమంది పేదలు వస్తున్నారన్న విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్లలో రోజువారీగా నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను ఇవ్వాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. అన్నా క్యాంటీన్ పరిసర ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఒక్కొక్కరి నుంచి పూటకు ఐదు రూపాయలు చొప్పున నామమాత్రపు ధరను వసూలు చేసి ఆహార పదార్థాలను ఇస్తున్నామని సిబ్బంది కలెక్టర్ కు నివేదించారు.

### మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

**మహానంది మార్చి 18 సూర్య న్యూస్ :** మహానంది మండల కేంద్రం ఎం తిమ్మాపురం గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో



చేరుటకు దరఖాస్తులకు చేసుకోవాల్సిందిగా పాఠశాల ప్రిన్సిపాల్ కే లక్ష్మణరావు తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసి గ్రూపు 40 సీట్ల మాత్రమే ఉంటాయని రూల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు పదో తరగతిలో మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 18 నుంచి మే నెల 22వ తేదీ వరకు ఓసి అభ్యర్థులు 200 రూపాయలు, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు 150 లు ఆన్లైన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలిపారు. ప్రవేశం పొందినవారు రెండు సంవత్సరాలు ఇంటర్ విద్యతో పాటు వృత్తి విద్య కూడా పూర్తి ఉచితంగా పొందవచ్చు అని తెలిపారు.

### ఎం.ఎస్.ఎం.ఈ.లకు ఆదాయ ఆధారిత...
# కొత్త రుణ అంచనా విధానం అమలు చేయాలి

#### రూల్ నెంబర్ 377 కింద లేవనెత్తిన ఎం.ఎస్.ఎం.ఈ.లకు కొత్త రుణ అంచనా విధానం అంశం

#### కొత్త రుణ అంచనా విధానం అమలుకు తీసుకుంటున్న చర్యలు వెల్లడించాలని కోరిన ఎంపి కేశినేని శివనాథ్

**విజయవాడ మార్చి 18 సూర్య న్యూస్** విజయవాడ లో దేశంలోనే అతి పెద్దదైన ఆటోనగర్ 305 ఎకరాల్లో వుంది. ఈ ఆటోనగర్ లో లక్ష మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీకి సంబంధించి ఆటోమొబైల్ తయారీ యూనిట్లు సూక్ష్మ, చిన్న మధ్య తరహా సంస్థలుగా అనేకం వున్నాయి. ఈ ఆటో మొబైల్ ఇండస్ట్రీలోని పరిశ్రమలు స్థానిక ఆర్థిక వ్యవస్థకు చాలా కీలకంగా నిలుస్తున్నారు. ఈ సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల



పారిశ్రామికవేత్తలు వారి వ్యాపారాల కోసం బ్యాంకుల నుంచి రుణాలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఇబ్బందులకు ప్రధాన కారణం సిబిల్ స్కోర్. సిబిల్ స్కోర్ ఆధారంగా రుణాలు మంజూరు చేయటం వల్ల సిబిల్ స్కోర్ తక్కువగా వున్న ఎం.ఎస్.ఎం.ఈలు రుణాలు పొందలేక చాలా ఇబ్బందులు పడుతున్న సమస్యను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మంగళవారం లోక్ సభలో ప్రస్తావించారు. రూల్ 377 కింద ఎం.ఎస్.ఎం.ఈ.లకు ఆదాయ ఆధారిత కొత్త రుణ అంచనా విధానం అమలు చేయాలనే అంశం లేవనెత్తారు. సిబిల్ స్కోర్ అనేది గతంలో తీసుకున్న రుణాల చెల్లింపుల ఆధారంగా లెక్కించబడుతుంది. కరోనా సమయంలో రుణాల చెల్లింపు సరిగ్గా లేకపోవటంతో ఆ ప్రభావం సిబిల్ స్కోర్ పై పడిందని పేర్కొన్నారు. దీంతో సిబిల్ స్కోర్ తక్కువగా వున్న ఎం.ఎస్.ఎం.ఈలకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయటం లేదన్నారు. వీటికి మరో ముఖ్యమైన సమస్య ఏమిటంటే ఎం.ఎస్.ఎం.ఈలకు తమ ఉత్పత్తులు అమ్మిన వెంటనే కష్టమర్ల నుంచి చెల్లింపులు జరగవు. దీంతో రుణాల చెల్లింపు విషయంలో ఎం.ఎస్.ఎం.ఈలు ఆలస్యం చేయటం వల్ల సిబిల్ స్కోర్ తగ్గిపోతుందని వివరించారు. ఈ సిబిల్ స్కోర్ తగ్గిపోవటం వల్ల ఎం.ఎస్.ఎం.ఈలు కొత్త రుణాలు పొందలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఒకవేళ రుణం మంజూరు చేసిన అధిక వడ్డీతో చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితి ఎం.ఎస్.ఎం.ఈలను ఆర్థికంగా కష్టాల్లో పడేలా చేస్తోందన్నారు. ఎం.ఎస్.ఎం.ఈలకు సిబిల్ స్కోర్ ఆధారంగా కాకుండా, వారి ఆదాయాన్ని బట్టి రుణ అర్హతను నిర్ణయించే ఆదాయ ఆధారిత రుణ అంచనా విధానం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను ప్రభుత్వం కూడా గుర్తించిందని తెలిపారు. 2024-25 కేంద్ర బడ్జెట్ లో ఎం.ఎస్.ఎం.ఈల క్రెడిట్ స్కోర్ పై ఆధారపడకుండా, వారి డిజిటల్ డేటా ఆధారంగా ఆదాయ ఆధారిత కొత్త రుణ అంచనా విధానాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వ రంగ బ్యాంకులకు ప్రభుత్వం సూచించిందని వివరించారు. ఈ విధానం వల్ల ఎం.ఎస్.ఎం.ఈల వాస్తవ ఆర్థిక స్థితిని అర్థం చేసుకుని రుణాలు మంజూరు చేయడం సులభమవుతుందన్నారు. ఈ కొత్త విధానం వల్ల రుణాలు పొందడం సులభమవుతుంది. ప్రభుత్వం ఈ విధానం అమలుకు ఏ మేరకు చర్యలు తీసుకుందో వెల్లడించాలి" అని ఎంపీ కేసినేని శివనాథ్ కోరారు. ఎం.ఎస్.ఎం.ఈలకు ఉపయోగపడే ఆదాయ ఆధారిత కొత్త రుణ అంచనా విధానం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వెల్లడించాలని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) విజ్ఞప్తి చేశారు.

### రేషన్ కార్డులు, ఉచిత గ్యాస్, భూ సర్వే,
# తనిఖీ చేసిన తహసిల్దార్ ఈశ్వరయ్య

**లింగాల మార్చి 18 సూర్య న్యూస్:** మండల పరిధిలోని రామనూతల పల్లి గ్రామంలో మంగళవారం తహసిల్దార్ ఈశ్వరయ్య గ్రామ సందర్శన నిర్వహించారు, ఈ సందర్శన





లో భాగంగా భూ సర్వే, ఉచిత గ్యాస్, మరియు రేషన్ కార్డును, తనిఖీ చేశారు, రేషన్ కార్డుల లబ్ధిదారులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ కార్డుదారులు ఈకేవైసి చేయించుకోవాలి రేషన్ కార్డు దారులు అందరూ ఆయా డీలర్ల వద్ద ఈకేవైసి చేయించుకోవాలని చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈకేవైసిని డీలర్ల పూర్తి చేయాలని కోరారు. గతంలో ఈకేవైసిని కొంత మంది మాత్రమే చేసుకున్నారని తెలిపారు. రేషన్ కార్డుల్లో ఉన్న కుటుంబ సభ్యులు అందరూ ఈకేవైసిని చేయించుకోవాల్సి ఉందని కాబట్టి ఈకేవైసిని చేయించుకొని వారందరూ ఆయా రేషన్ షాపుల వద్దకు వెళ్లి చేయించుకోవాలని కోరారు. ఈకేవైసి చేయించుకొని వారి జాబితా డీలర్ల వద్ద ఉందని చెప్పారు. గతంలో రేషన్ బియ్యం తీసుకొని వస్తున్న డీలర్ల వద్దకే వెళ్లాలని చెప్పారు. ఈకేవైసి చేయించుకోక పోతే ప్రభుత్వం అమలు చేసే పథకాలకు అర్హత ఉండదని చెప్పారు. రేషన్ బియ్యంకు వచ్చినపుడు కార్డు దారులకు ఈకేవైసి పై ప్రజలకు తెలియ జేయాల్సిన బాధ్యత డీలర్లదే అన్నారు. సకాలంలో ఈకేవైసిని పూర్తి చేయాలని తాహసిల్దారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, గంగాధర్ యాదవ్, సర్వేర్, సునీల్, వీఆర్వ, రమాదేవి, రేషన్ డీలర్, ఈశ్వర్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, రామ్మోహన్, సూర్యుడు, మరి కొంతమంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


### లెజిస్లేచర్ స్పోర్ట్స్ మీట్ లో ఎమ్మెల్యే తాతయ్య



**జగ్గయ్యపేట మార్చి18 సూర్య న్యూస్** విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడా పోటీలను రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్నది. ఈ క్రీడలలో మంగళవారం సహచర ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలతో కలిసి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)పాల్గొన్నారు. తాతయ్యకు ఇంతకు ముందే కర్రసాము,కరాటే క్రీడల్లో మంచి ప్రావీణ్యం ఉంది.

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న
# రిలే నిరాహారదీక్షలు

**మణుగూరు మార్చి 18 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం మూడో రోజు దీక్షలను సామాజిక కార్యకర్త కర్నె రవి పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు.




ఈ సందర్భంగా కర్నె రవి మాట్లాడుతూ ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలన్నారు. ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్లు లో వర్గీకరణ వర్తింపజేసేలా అమలు చేయాలని ఆర్డినెన్స్ జారి చేసి మాదిగ మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బోయిళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగించడం జరుగుతుందన్నారు. ఎస్సి వర్గీకరణ చట్టబద్ధత చేసిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ దీక్షలో మండల ఇన్చార్జి కొమ్ము హుస్సేన్, మండల అధ్యక్షులు మోదుగు వెంకటేశ్వరరావు, ఉసికల కొండయ్య, కుమారస్వామి, పోదుతూరి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఆలూరు,హొలగుంద మండలాల ఎస్ఐల బదిలీ

**ఆలూరు (రూరల్) మార్చి 18 సూర్య న్యూస్:** నియోజకవర్గంలోని ఆలూరు తాలూకాలో ఆలూరు మరియు హొళగుంద మండలాల ఎస్సైలను బదిలీ చేస్తూ మంగళవారం ఎస్పీ







విక్రాంత్ పాట్రీ ఓ ప్రకటన విడుదల చేశారు. ఇందులో భాగంగా ఆలూరు మండల సబ్ ఇన్స్పెక్టర్గా పని చేస్తున్న జి దిలీప్ కుమార్ ను హొళగుంద మండల పిఎస్ సబ్ ఇన్స్పెక్టర్గా, అలాగే హొళగుంద పిఎస్ ఎస్ఐ గా పని చేస్తున్న ఎన్ బాల నరసింహులును కర్నూలు 3 టౌన్ యుపిఎస్ కు బదిలీ చేసినట్లు ఉత్తర్వులు వెల్లడించారు. ఆలూరు మండల పి ఎస్ ,ఎస్ ఐ గా హొళగుంద పిఎస్ నందు పి ఎస్ ఐ గాను కర్నూలు డి.ఎస్.బి లో పనిచేస్తున్న షేక్ మహబూబ్ బాషాను ఆలూరు పిఎస్.ఎస్ఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# సింగరేణి పాఠశాలలు ఉన్నత ప్రామాణాల విద్యకు నిలయాలు

#### జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్

**మణుగూరు మార్చి 18 సూర్య న్యూస్:** సింగరేణి పాఠశాలలు ఉన్నత ప్రమాణాల విద్యకు నిలయాలని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అన్నారు. మంగళవారం పివి కాలనీలోని సింగరేణి పాఠశాలలో టెన్త్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జీఎం, విశిష్ట అతిథిగా స్కూల్ కరస్పాండెంట్ అండ్ డిజిఎం (పర్సనల్)లు పాల్గొన్నారు. అనంతరం జిఎం మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు సకల సౌకర్యాలతో పాటు వైజ్ఞానిక, సృజనాత్మకతతో కూడిన ఉన్నత విద్యను బోధిస్తుందని కొనియాడారు. సింగరేణి పాఠశాలలో చదివిన విద్యార్థులు నేడు వివిధ రంగాలలో రాణిస్తూ ఉన్నత స్థానాల్లో తమ ప్రతిభను చాటుతు ఎంతో కీర్తిగడిస్తు న్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో ఉన్నత చదువులు చదువుతూ, ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధిస్తూ గొప్ప విద్యావంతులుగా ఎదిగి తాము చదువుకున్న పాఠశాల పేరు ప్రతిష్టలు మరింతగా పెంచాలని సూచించారు. 100% ఫలితాలతో



పాటు వంద శాతం 10/10 ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. సమయం ఎంతోవిలువైనది కాబట్టి సెల్ ఫోన్ లకు, టివి లకు దూరంగా ఉండాలని, సమయాన్ని వృధా చేయకుండా చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని. 10వ తరగతి పరీక్షలకు సంసిద్ధంగా ఉన్న విద్యార్థులతో పాటు వచ్చే సంవత్సరం పదవ తరగతిలో ప్రవేశించనున్న విద్యార్థిని విద్యార్థులు కూడా శ్రద్ధగా చదువుతూ పై చదువులలో జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రథమ శ్రేణి ర్యాంకులు సాధించడం ద్వారా గొప్ప విద్యావంతులుగా ఎదిగి తల్లిదండ్రులు కన్న కలలు నిజం చెయ్యాలని, సమాజానికి, దేశానికి స్ఫూర్తిదాయకమైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా సి అండ్ఎండి బలరామ్ నాయక్, సెక్రెటరీ ఎడ్యుకేషన్ శ్రీనివాస్ లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలలో మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారని పాఠశాల కరెస్పాండెంట్ డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అతిథులచే హాల్ టికెట్, పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం స్వరూపరాణి, ఆర్ కల్యాణి, ఎన్ అనూరాధ, ఎం కృష్ణబాబు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### పార్టీలో సామాన్య కార్యకర్త నుండి మండల సెక్రెటరీగా

# కొగిలతోట బోయ ఎల్లప్ప

**నన్ను గుర్తించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు**

**హొళగుంద మార్చి 18 సూర్య న్యూస్:** మండలంలో ఓ సామాన్య కార్యకర్తగా ఉండి నేడు మండల సెక్రెటరీగా తనను ఎన్నుకోవడం పట్ల కొగిలతోట బోయ ఎల్లప్ప ఆలూరు



ఎమ్మెల్యే విరుపాక్షికి మరియు పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. కొగిలతోట గ్రామానికి చెందిన బోయ యల్లప్పను అధిష్టానం హొళగుంద మండల సెక్రెటరీగా ప్రకటించడం జరిగిందనీ,ఈ సందర్భంగా బోయ ఎల్లప్ప మాట్లాడుతూ పార్టీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, ఆలూరు ఎమ్మెల్యే బూసినేని విరుపాక్షికి, తనకు మద్దతు తెలిపిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులకు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు,పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా హొళగుందా మండలం సెక్రెటరీ బోయ ఎల్లప్ప మాట్లాడుతూ హొళగుందా మండలంలోని వైయస్సార్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని,వైయస్సార్ పార్టీలో సైనికుడిలా పనిచేసి పార్టీ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు.

## కుట్టు మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోండి

**: ఎంపిడివో రాణెమ్మ**



**సి.బెళగల్ మార్చి 18 సూర్య న్యూస్** మండలంలోని బీసీ,ఈబీసీ, కమ్మ, రెడ్డి క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, కాపు (బలిజ) మహిళా అభ్యర్థులకు, జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సంఘం లిమిటెడ్ కర్నూల్ వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల లోపు మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇచ్చి, కుట్టు మిషన్లు పంపిణీ చేస్తుందని ఆసక్తి గలవారు గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ దగ్గరకి మీ ఆధార్ కార్డు, క్యాస్ట్, ఇన్కమ్, తెల్ల రేషన్ కార్డు, ఫోన్ తీసుకొని వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని సి.బెళగల్ మండల అభివృద్ధి అధికారి ఎం.రాణెమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ

**హిందూపురం మార్చి 18 సూర్య న్యూస్** స్థానిక శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక ఎంఎల్ఏ కార్యాలయం నందు బుధవారం ఉదయం



10 గంటలకు గ్రీవెన్స్ డే లో ప్రజలు పాల్గొని వినతులు అందించాల్సిందిగా మున్సిపల్ చైర్పర్సన్ డి.ఈ .రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల సమస్యల గురించి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం ప్రత్యేక సెల్ ను ఏర్పాటు చేయడమైనదని ఇందులో ప్రజలు తమ సమస్యలను వినతులు అందించాలని త్రాగునీరు, మురికి కాలువలు, రోడ్లు ఇతర సమస్యలను అర్జీల ద్వారా అందిస్తే వాటిని ప్రాధాన్యపరకంగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.ఈ కార్క్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ , ప్రజా ప్రతినిధులు మునిసిపల్ అధికారులు పాల్గొననున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### కూలీ కోసం వచ్చి కానరాని లోకాలకు

# వెళ్లిపోయారు

**మహానందిలో విషాదం ఇద్దరు మృతి**

**మహానంది మార్చి18 సూర్య న్యూస్:** మహానంది దేవస్థానం లో ఉన్న నాగనంది సదనం ఆవరణంలో వసతి గృహములను కొలుస్తున్న సమయంలో విషాదం చోటుచేసుకుంది.



సుమారు 50 వసతి గృహాలు సముదాయం కోసం ప్రస్తుతం ఉన్న వసతి గృహాలను తొలగిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కూల్చివేత పనులు చేస్తుండగా పిల్లర్ పడి నంద్యాల మండలం పెద్దకొ



ట్టాలకు చెందిన రాముడు(55) అక్కడక్కడే మృతిచెందగా, మృతుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. గాయపడిన వెంకటేశ్వర్లు(55) నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడికి ముగ్గురు మొగ పిల్లలు. విషయం తెలుసుకున్న కార్యనిర్వాణాధికారి శ్రీనివాసరెడ్డి, ఏఈఓ మధు ఆసుపత్రి దగ్గరికి వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. విషయం తెలుసుకున్న శ్రీశైలం నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మహానంది క్షేత్రంలోని నాగనంది సదనం ఆవరణంలో నూతన వసతి గృహాల నిర్మాణం కోసం పాత వసతి గృహాలను కులుస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు శిథిలాలు పడి నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన రాముడు, వెంకటేశ్వర్లు మృతి చెందిన ఘటనపై స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను ఆలయ ఈవో ను అడిగి తెలుసుకున్నారు. ఇరువురు కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## నారా రామ్మూర్తి నాయుడు జయంతి సందర్భంగా రక్తదాన కార్యక్రమం

**గుంతకల్లు మార్చి 18 సూర్య న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు అయిన నారా రామ్మూర్తి నాయుడు జయంతి సందర్భంగా నారా రోహిత్ మరియు



నారా రోహిత్ అభిమాన సంఘం నాయకులు కాంతారావు,సతీష్ చౌదరి, బండారు శివ, బండారు పులి, రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొని బ్లడ్ డొనేషన్ నిర్వహితులను బ్లడ్ డోనర్లను అభినందించారు. సుమారుగా 60 మంది రక్త దాతలు స్వయంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని కార్య నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, మాజీ కౌన్సిలర్ అంజి, హనుమంతు, మాజీ జెడ్పిటిసి మాత్రు నాయక్, చిప్పగిరి ప్రతాప్, కోడి శీన మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్టోర్ బియ్యాన్ని వివిధ ప్రాంతాలకు తరలిస్తున్న...

# ముఠాను కఠినంగా శిక్షించాలి

**టిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు**

**మణుగూరు మార్చి 18 సూర్య న్యూస్:** మణుగూరు నుండి టన్నుల కొద్దీ పిడిఎస్ బియ్యాన్ని ముఠాలుగా ఏర్పడి ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వారిని కఠినంగా శిక్షించాలని టిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ మణుగూరు నుండి వెళ్తున్న స్టోర్ బియ్యం ఇతర ప్రాంతాల్లో పట్టుబడుతున్నాయన్నారు. అందులో భాగంగా సోమవారం కూడా అశ్వాపురంలో స్టోర్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పేద మధ్య తరగతి కుటుంబాలకు మేలు చేసేవిధంగా రూపాయి కే కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ యొక్క పథకాన్ని నీరుగార్చి పేద ప్రజలకు అందవలసిన స్టోర్ బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్న ముఠాను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. పిడిఎస్ పక్కదారి పట్టించే ముఠాలకు ఎవరైతే కొమ్ముకాస్తున్నారో వారిపై కూడా




చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు స్పందించి స్టోర్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కుంట లక్ష్మణ్, మండల కో కన్వీనర్ బొలిశెట్టి నవీన్, పట్టణ కోకన్వీనర్ నూకరపు రమేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ముద్దంగుల కృష్ణ, అక్కి నరసింహారావు, ఆవుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎండలో ఎక్కువగా తిరగొద్దు

**ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డా.న్యూటన్ మరియు డా.రాధ ప్రజలకు సూచన**

**హొళగుంద మార్చి 18 సూర్య న్యూస్:** వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఎండల్లో ఎక్కువ తిరగరాదని ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డా.న్యూటన్



మరియు డా.రాధ లు మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రజలు ఉదయం 11 గంటల లోపు తమ పనులు ముగించుకుని నీడ గల ప్రదేశాల్లో ఉండాలని తెలిపారు. ఎండలో తక్కువగా తిరిగాలనీ, తప్పనిరిసరిగా తిరగాల్సి వస్తే గొడుగు, టోపీ ధరించాలన్నారు. అలాగే వెంట నీళ్ల బాటిల్ ఉంచుకుని గంటగంటకూ తాగుతూ ఉండాలని సూచించారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి వైద్యసహాయం అందేలా చూడాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అన్ని సచివాలయాలు, హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లు, ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు తరచూ పరిశుభ్రమైన నీటిని తాగాలన్నారు. అలాగే వేసవి తీవ్రతను తట్టుకొనేందుకు తాగు ఆరోగ్య చిట్కాలను మరియు మెళకువలను పాటించాలన్నారు.

## కంభదహాల్ గ్రామానికి త్రాగునీటి వసతి కల్పించండి

**ఉప్పునీటి వాడకంతో తల వెంట్రుకలు రాలి చర్మవ్యాధులు వస్తున్నాయి**

**జడ్పీ సీఈఓ నారస రెడ్డికి వినతిపత్రం**

**పెద్ద కడుబూర్ మార్చి 18 సూర్య న్యూస్** జిల్లా పరిషత్ కార్యాలయంలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జెడ్పి సీఈవో నారస రెడ్డికి వినతిపత్రం



ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ఖాజా మాట్లాడుతూ పెద్దకడబూరు మండలం కంభదహాల్ గ్రామానికి త్రాగునీరు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన మండల పరిషత్ మరియు ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులపై చర్యలు తీసుకుని గ్రామానికి త్రాగునీటి వసతి కల్పించాలని అలాగే గ్రామంలో ఉన్న ఉప్పు నీటి బోరు పాయింట్ల దగ్గర మినీ ట్యాంకులు ఏర్పాటు చేసి వేసవికాలంలో నీటి వృధాను అరికట్టాలని కోరారు ప్రస్తుతం కోసిగి రోడ్లో ఉన్న రెండు బోర్ పాయింట్లలో ఒక్క బోరు మాత్రమే నీరు వస్తుందని ఇంకొకటి పూర్తిగా ఎండిపోయిందని వారు అన్నారు .ఉప్పు నీటితో స్నానం చేస్తే తల వెంట్రుకలు రాలిపోయి చర్మవ్యాధులు వస్తున్నాయని ఆ ఉప్పు నీటితో అన్నం ఉడికించిన అన్నం పై బాగాన ఫ్లోరైడ్ వలె తేలియాడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నిసార్లు వినిపించినా ఏ అధికారులు పట్టించుకోవడం లేదని తమరైన స్పందించి గ్రామానికి తాగునీటి వసతి కై కొత్త బోర్లు మంజూరు చేయించాలని వారు కోరారు.

## రామనూతల పల్లి లో అగ్గి ప్రమాదానికి గురైన అరటి తోట

**లింగాల మార్చి 18సూర్య న్యూస్:** మండల పరిధిలోని రామనూతపల్లి లో మంగళవారం సాయంత్రం విద్యుత్ సర్క్యూట్ ద్వారా ప్రమాదవశాత్తు అరటి తోట కాలి బూడిదయింది,





వివరాల్లోకి వెళితే ఒంటెద్దు వేణుగోపాల్ రెడ్డి అనే రైతు మంగళవారం సాయంత్రం పని నిమిత్తం తోటకి వెళ్లగా ఒక్కసారిగా తోట అంతా మంటలు తెలరేగడంతో, అప్రమత్తమైన వేణు గోపాల్ రెడ్డి, చుట్టుపక్కల రైతులకు సమాచారం ఇవ్వగా వెంటనే మంటలను అదుపు చేశారు, రైతు మాట్లాడుతూ సుమారు రెండు లక్షల పైగా నష్టం జరిగిందని రైతు తెలిపారు, విద్యుత్ తీగలు తోట మీదుగా వెళ్లడం వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగి ప్రమాదం జరిగిందని రైతు బాధను వ్యక్తం చేశారు.

### తాగునీటి ఎద్దడి తీర్చాలని జాతీయ రహదారిపై

## గ్రామ ప్రజలు నిరసన

**మంత్రాలయం మార్చి 17 సూర్య న్యూస్** మండల పరిధి లోని కల్లుదేవకుంట్ల గ్రామ ప్రజలు జాతీయ రహదారిపై 500మంది మహిళలు కాళీ బిందెలతో మంగళవారం నిర



సన వ్యక్తం చేశారు. ముందుగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గత ఇరవై రోజుల నుండి తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రహదారి కి ఇరువైపులా సుమారు గా రెండు కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడంతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు . విషయం తెలుసుకున్న వెంటనే మంత్రాలయం ఎస్ ఐ శివాంజల్ గ్రామస్తులతో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు

### మల్లాపురం నందు ప్రారంభమైన

## తితిదే ధార్మిక కార్యక్రమాలు

**భగవద్గీత ప్రపంచ సాహిత్యంలో సాటిలేని గ్రంథం:డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**

**గూడూరు మార్చి 18సూర్య న్యూస్ :** ప్రపంచ సాహిత్యంలో సాటిలేని గ్రంథం భగవద్గీత అని, శోకమయమైన జీవునికి శాశ్వతమైన ఉపశమనం కలిగిస్తుందని, కులమతాల కతీతంగా భగవద్గీతను అధ్యయనం చేయాలని తిరుమల తిరుపతి




దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గూడూరు మండలం, మల్లాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించేశారు. తదనంతరం ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. తదనంతరం స్థానిక భజన మండలిచే భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యం.భాగ్యమ్మ, యం.రాఘవేంద్రా రెడ్డి, బి.సోమేశ్వర రెడ్డి, అర్చకులు నంబి చెన్నకేశవులు, తిమ్మప్ప , భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాయి నగర్‌లో సీపీఎం ప్రజా చైతన్య యాత్ర


**జగ్గయ్యపేట మార్చి18 సూర్య న్యూస్** మండలంలోని షేర్ మహమ్మద్ పేట రోడ్డు సాయినగర్ లో మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి నగర్ వాసులు సాయి నగర్ లో డ్రైనేజీ కాలువలు తీయటం లేదని, ఆటోనగర్లో ఉన్న ఫ్యాక్టరీల నుండి వచ్చేటటువంటి కాలుష్యంతో తాము ఎంతో ఇబ్బందులు పడుతున్నామని,ఈ ఫ్యాక్టరీ కాలుష్యం వలన భూగర్భ జలాల సైతం




కలుషితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాయి నగర్ లో గత 30 సంవత్సరాలు క్రితం 196 మందికి ఇండ్ల పట్టాలు ఇచ్చారని, గత రెండు సంవత్సరాల క్రితం తమకు దేవాదాయ శాఖ వారు ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం జరిగిందని ఇది చాలా దారుణమని తక్షణమే ప్రభుత్వం నివాసం ఉంటున్న తమకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్సిహెచ్ శ్రీనివాస్,సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి, సిపిఎం పార్టీ నాయకులు కోటా కృష్ణ, దంతాల రాజేశ్వరి, జె వెంకటరావు, స్థానిక మహిళలు ఖాజా, కోటేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూకేను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి : గవర్నర్ అబ్దుల్ నాజీర్

**కాకినాడ బ్యూరో మార్చి 18సూర్య న్యూస్** కాకినాడ జేఎన్టీయూకే కాకినాడ విశ్వవిద్యాలయంను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కులపతి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సూచించారు. జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొ. సిఎస్ఆర్ కె. ప్రసాద్ రాష్ట్ర గవర్నర్ మరియు ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. సోమవారం విజయవాడలోని రాజ్ భవన్ జెఎన్టియుకె ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్ కె. ప్రసాద్ ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా గవర్నర్ మరియు ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ ని కలిసి యూనివర్శిటీలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, విద్యాపరమైన అంశాలు మరియు త్వరలో నిర్వహించనున్న విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ వేడుకల నిర్వహణపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ మరియు





ఛాన్సలర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జెఎన్టియుకె యూనివర్శిటీకి ప్రత్యేక గుర్తింపు ఉందని సాంకేతిక విద్యలో రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలకు, విద్యా సంస్థలకు ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలన్నారు. యూనివర్శిటీలో చేపడుతున్న మౌలిక వసతుల కల్పన, భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సాంకేతిక రంగంలో మరిన్ని పరిశోధనలు చేపట్టేలా అధ్యాపకులను, రీసెర్చ్ స్కాలర్స్ను, పిజి విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. త్వరలో జెఎన్టియుకె విశ్వవిద్యాలయ 11వ స్నాతకోత్సవ వేడుకలను నిర్వహించనున్నామని ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్ కె. ప్రసాద్ గవర్నర్ మరియు ఛాన్సలర్ అబ్దుల్ నజీర్ కి వివరించారు. జెఎన్టియుకె యూనివర్శిటీలో విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక వసతులు, రహదారులు మరియు డ్రైనేజీ వ్యవస్థను త్వరితగతిన పూర్తిచేయనున్నామన్నారు. అందరి సమిష్టి కృషితో జెఎన్టియుకె యూనివర్శిటీని అభివృద్ధిపథంలో పయనింపజేస్తామన్నారు.

## నాటు సారా నియంత్రణా పై
# అవగాహన సదస్సు

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 18 సూర్య న్యూస్:** నాటు సారా నిర్మూలనకై ప్రభుత్వం ఏర్పాటుచేసిన నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా మంగళవారం



రాజమహేంద్రవరం రూరల్ మండలం వెంకటనగరం గ్రామము నందు అవగాహన సదస్సు కార్యక్రమం జిల్లా ఫోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సిహెచ్ లావణ్య ఆద్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సిహెచ్. లావణ్య మాట్లాడుతూ, నాటు సారా వినియోగం వల్ల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుందని, సారా కు బానిసలు కాకుదని విజ్ఞప్తి చేశారు. నాటు సారా తయారు చెయ్యడం, వినియోగించడం కు సంబంధించి ఏ బి సి కేటగిరి గ్రామాలను గుర్తించడం జరిగిందన్నారు. ఆమేరకు ఎక్కువ మొత్తంలో నాటు సారా తయారీ, వినియోగం ఉండడం వల్ల వెంకట నగరం గ్రామాన్ని ఏ కేటగిరి కింద గుర్తించినట్లు తెలిపారు. నాటు సారా త్రాగడం వల్ల జరిగే అనర్ధాలు గురించి అవగాహన కల్పించడం జరుగుతున్నట్లు తెలిపారు. నాటు సారా అమ్మకాలు తయారీ స్థావరాలు వివరములు తెలియచేయాలని, తెలిపిన వారి వివరములు గోప్యంగా ఉంచబడతాయని తెలిపినారు. కావున బాధ్యత కలిగిన పౌరులుగా వాటి వివరాలు తెలియ చేయడం సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం నందు అసిస్టెంట్ కమిషనర్ ఎమ్ శివ ప్రసాద్ , రాజమహేంద్రవరం నార్త్ ఇన్స్పెక్టర్ ఆర్. త్రినాధ్ , సబ్ ఇన్స్పెక్టర్ లు , సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళా పోలీస్, పంచాయతీ , హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షులు బాపన్న దొర ఆధ్వర్యంలో
# నియోజకవర్గం సమావేశం

**తూర్పుగోదావరి /గోకవరం మార్చి 18సూర్య న్యూస్:** జగ్గంపేటలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ



కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. గోకవరం మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సమావేశానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా గోకవరం మండలంలో బీజేపీ పార్టీ బలోపేతానికి చేస్తున్న కార్యక్రమాలు, కమిటీలు, పలు అంశాలు గురించి ఇనకోటి బాపన్న దొర జిల్లా అధ్యక్షులు విశ్వేశ్వర రావుకి వివరించారు. అనంతరం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు బుక్లెట్లలను ఆయనకు అందజేశారు. మండలలో వంద శాతం బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా బిక్కిన విశ్వేశ్వరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట మంగరాజు, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సత్తి వెంకటరెడ్డి, నాయకులు దాసరి ధర్మరాజు, నియోజకవర్గ కో- కన్వీనర్ కోన సురేష్, రైల్వే బోర్డు మెంబర్ వెంకన్న బాబు, మండల ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కాకి మణికంఠ, మండిగ వెంకన్న దొర, దాసరి నరసింహారావు, గొంతెన బాపిరాజు, మామిడి వీర వెంకట సత్యనారాయణ, ముమ్మిడివరపు రామకృష్ణ, ముక్క శ్రీను, అడప దొరబాబు, అప్పలరాజు ఆదం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నం శ్రీ సత్యసాయి త్రాగునీరు యూనియన్ సమస్య పరిష్కారం దిశగా
# జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చొరవ

### సమ్మె విరమణ కు అంగీకరించిన ఉద్యోగులు

### ఉప ముఖ్యమంత్రి సమక్షంలో చర్చలకు ఆహ్వానం

**తూర్పుగోదావరి /సీతానగరం మార్చి 18 సూర్య న్యూస్:** పురుషోత్తపట్నం శ్రీ సత్యసాయి త్రాగునీరు యూనియన్ ఉద్యోగుల సమస్య పట్ల ప్రభుత్వానికి ప్రత్యేక నివేదిక



సమర్పించడం జరిగిందని, మీ సమస్య పై పూర్తి అవగాహనా ఉందని తప్పనిసరి గా పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈ విషయమై సానుకూలంగా , వ్యక్తిగతంగా స్పందించినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ వర్కర్స్ యూనియన్ పురుషోత్తపట్నం ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కలక్టర్ సమావేశం నిర్వహించారు. అనంతరం సాయంత్రం స్థానిక లాలా చెరువు జిల్లా ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద విలేఖరుల సమావేశంలో పురుషోత్తమ పట్నం శ్రీ సత్యసాయి త్రాగునీరు యూనియన్ ఉద్యోగ సంఘాల నాయకులు సమ్మె విరమణ ప్రకటన చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, మీ సమస్య పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సానుకూలత వ్యక్తం కావడం, ఒక నెల జీత భత్యాల చెల్లింపు కు అవసరమైన రూ. 10 లక్షలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా విధానం ఎటువంటి ఆటంకం ప్రజలకి త్రాగునీరు సరఫరా ఇబ్బందులు లేకుండా చూడాలని కలక్టర్ కోరారు. స్థానిక సంస్థలతో విలీనం చేయడం వల్ల నిధుల కేటాయింపు సాధ్యం అవుతుందని తెలిపారు. ఆమేరకు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రభుత్వము మీ విషయంలో సానుకూలంగా స్పందించిన దృష్ట్యా సమ్మె విరమణ చేయవలసినదిగా కలక్టర్ ప్రశాంతి కోరారు. ఉద్యోగ సంఘాల నాయకులు స్పందన.. సమ్మె విరమణ పై ప్రకటన: శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ వర్కర్స్ యూనియన్ పురుషోత్తపట్నం ఉద్యోగులు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వారి సూచనలు మేరకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మా సమస్య పట్ల సానుకూలంగా స్పందించి, బుధవారం అమరావతిలో చర్చ లకి పిలిచిన నేపధ్యంలో బేషరతుగా సమ్మె విరమించడం జరుగుతోందని సంఘా నాయలుకు అధ్యక్షులు కట్టమూరి వీరబాబు, జనరల్ సెక్రటరీ ఉందుర్తి ఇస్సాక్ లు తెలియ చేశారు. ఈ విషయమై ఆర్డబ్ల్యూఎస్ సూపరిండెంట్ ఇంజనీరు బీవిగిరి మరో దఫా దీక్ష శిబిరం వద్ద ఈ విషయాన్ని ప్రస్తావించి, సమ్మె విరమణ చేయవలసినదిగా మీ సమస్య పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. బుధవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వద్ద సమావేశం లో సమస్య పరిష్కారం దిశగా వెళ్లనున్నట్లు తెలిపారు.

# పట్టుబడిన దొంగల ముఠా -35లక్షల విలువ గల నగలు స్వాధీనం

**పూతలపటు మార్చి17 సూర్య న్యూస్:** జిల్లా లోని పూతలపట్టు ఒంటరి మహిళ మెడలో బంగారు చైనులు చోరీలు, ద్విచక్రవాహనాల చోరీలు, ఆలయాలు మరియు ఇళ్ళలో చోరిలకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్ట్ చేసిన పూతలపట్టు పోలీసులు. 35 లక్షల విలువ గల 316 గ్రాముల బంగారు ఆభరణాలు, 3 కిలోల 150 గ్రాముల వెండి వస్తువులు, రెండు ద్విచక్రవాహనాలు, ఒక టి.వి. స్వాదీనం. ఏ1 ముద్దాయి హేమ చంద్ర పై సుమారు 60 కేసులు ఉన్నాయి. ఇతని పై 20 వారెంట్ లు పెండింగ్ లో ఉన్నాయి. ఏ2 సురేష్ పై సుమారు 27 కేసులు ఉన్నాయి. ఏ1,ఏ2 ముద్దాయిలపై గాజులమాండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో 2022వ సం.లో పి.డి యాక్ట్ నమోదు. ఏ3 ముద్దాయి షైక్ మస్తాన్ పై సుమారు 57 కేసులు ఉన్నాయి. చిత్తూరు జిల్లాతో పాటుగా కడప, కావలి, కర్నూల్, బద్వేల్ మరియు ఇతర పోలీస్ స్టేషన్ లలో కూడా వీరి పై పలు కేసులు కలవు. పూతలపట్టు మండలంలో జరిగిన ద్విచక్ర వాహన దొంగతనం కేసులో,



బాధితుడి ఫిర్యాదు మేరకు పూతలపట్టు ఇన్స్పెక్టర్ కృష్ణ మోహన్ కేసు నమోదు చేశారు. చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్ ఆదేశాలతో, చిత్తూరు సబ్-డివిజన్ డీఎస్పీ టి. సాయినాథ్ పర్యవేక్షణలో కేసు దర్యాప్తు ప్రారంభించబడినది. దర్యాప్తులో బాగంగా రాబడిన సమాచారం మేరకు పూతలపట్టు మండలం పి.కొత్తకోట పాత రోడ్డు నందు, పూతలపట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇ. క్రిష్ణ మోహన్ మరియు వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ 299, 198, 3103, కానిస్టేబుల్స్ 4574, 3601, 3762, 3742 వారితో కలసి ఒంటరి మహిళ మెడలో బంగారు చైనులు చోరీలు, ద్విచక్రవాహనాల చోరీలు, ఆలయాలు మరియు ఇళ్ళలో చోరిలకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు మోటార్ సైకిల్స్ వాటి విలువ (2,30,000/-), 316 గ్రాములు బంగారు వస్తువులు (వాటి విలువ 25,28,000/-), 3 కే.జి ల 150 గ్రాముల వెండి వస్తువులు (వాటి విలువ 3,50,000/-), ఒక యల్.ఈ.డి టి.వి (దాని విలువ 20,000/-) వారి వద్ద నుండి మొత్తం సుమారు 35,18,000/-విలువ గల వస్తువులును రికవరీ చేసి ముద్దాయిలను రిమాండ్ కు పంపడమైనది.

## ఆలూరు ఎస్ఐ దిలీప్ కుమార్
# బదిలీని ఆపాలి

**- సిపిఎం డిమాండ్.**

**ఆలూరు (రూరల్) మార్చి 18 సూర్య న్యూస్:** ఆలూరు ఎస్సై దిలీప్ కుమార్ బదిలీని వెంటనే ఆపాలని మండల సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా




మంగళవారం ఆలూరు పట్టణం లోని స్థానిక కామ్రేడ్ జ్యోతి బసు భవన్ లో విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ నాయకులు కేపీ నారాయణ స్వామి, షాకీర్ మాట్లాడుతూ ఆలూరు లో ప్రజలకు అందుబాటులో ఉండి శాంతిభద్రతాలను పరిరక్షిస్తూ మండల కేంద్రంలో ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా కట్టడి చేయడంలో ఎస్సై దిలీప్ కుమార్ ముందున్నారని అలాంటి వ్యక్తిని పదవీ బాధ్యతలు చేపట్టిన నాలుగైదు నెలల్లోనే ఈ విధంగా మరో మారు బదిలీ చేయడం ఏంటని ప్రశ్నించారు. ఈయన వచ్చి 5 నెలలు కూడా కాలేదు. ఎలాంటి బేధాభిప్రాయాలూ లేకుండా అందరికి న్యాయం చేసే వ్యక్తి , అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి అందరిలో చైతన్యం తీసుకోరావడానికి కృషి చేసారని వారన్నారు. ఇంకా ఈయన సేవలు ఆలూరు ప్రజలకు ఎంతో అవసరం అని, కావున ఈ బదిలీని వెంటనే ఆపాలని ఉన్నత అధికారులకు వారు కోరారు. ఈ సమావేశంలో కృష్ణ, విఠల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సారు మాకు త్రాగు నీరు ఇవ్వండి..!

### నిర్లక్ష్య వైఖరి వహిస్తున్న సంబంధిత అధికారులు..!

**యాడికి మార్చి 18 సూర్య న్యూస్** వేసవిలో తాగునీటి కష్టాలు ఎక్కడ చూసినా మామూలుగా దర్శనమిస్తూ ఉంటాయి. కానీ మండలంలో పూర్తిగా వేసవి రాకమునుపే తాగునీటి క ష్టాలు ప్రజలను చుట్టూ ముడుతున్నాయి.





మండలంలోని కత్తి మానుపల్లి, పిన్నేపల్లి, గ్రామాలలో మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో కూడా తాగునీటి కష్టాలు వేసవి రాకమునుపే దర్శనమిస్తున్నాయి. ఆయా గ్రామాల్లోని ప్రజలు పనులు వదులుకొని ట్యాంకర్లు వచ్చినప్పుడు లేదంటే బోర్లు ఉన్న పొలాల దగ్గరికి వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నారు. తాగునీటిని కనీసం మూడు రోజులకు ఒకసారైనా కుళాయిలకు వదలాలని లేదంటే కూలి పని చేసుకునే మాకు నీళు తెచ్చుకోవడమే పెద్ద కూలీ పని అవుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. చిన్నపాటి రిపేర్లు ఉన్న బోర్లను మోటార్ కేబుల్ లను రిపేర్ చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని పంచాయతీ అధికారులు తమ గ్రామం వైపు ఒకసారి దృష్టి సారించి తమ సమస్యలు తీర్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అమలాపురం వెంకటరమణ థియేటర్లో
# అధికారులు తనిఖీలు

### అధిక ధరలు వసూలు చేయడంపై విచారణ చేపట్టాం ఆర్డీవో కె.మాధవి





**కోనసీమ బ్యూరో అమలాపురం మార్చి 18 సూర్య న్యూస్ :** థియేటర్లో అధిక ధరలు వసూలు చేస్తున్నారంటూ వార్తలు రావడంతో అధికారులు స్పందించి తనిఖీలు చేశారు .అమలాపురం వెంకటరమణ థియేటర్లో కోర్ట్ సినిమా ప్రదర్శన రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. వెంకటరమణ థియేటర్లో తనీఖీలు చేపట్టిన ఆర్డీవో కె.మాధవి, ఎమ్మార్వో అశోక్ సినిమా టిక్కెట్ల అధిక ధరలకు అమ్ముతున్నారని వచ్చిన వార్తలపై స్పందించి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టికెట్ ధర 110 రూపాయలకు అమ్మాల్సిన కోర్ట్ సినిమా టికెట్ 150 రూపాయలకు అమ్మినట్లు గుర్తించమన్నారు. థియేటర్ లైసెన్స్ రెన్యువల్ చేయలేదని ఆర్డీవో కె.మాధవి తెలిపారు. థియేటర్ రికార్డులు అధికారులు వెంట తీసుకెళ్లారు. విచారణ పూర్తయ్యే వరకూ సినిమా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## తెలుగుదేశం పార్టీ...
# సభ్యత్వ కార్డుల పంపిణీ

### వార్డుల వారిగా పోలింగ్ బూత్ ఏజెంట్లకు కార్డులు అందచేత

### ప్రతి ఒక్కరూ తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్డు చేయించుకోండి

### : మండల కన్వీనర్ గుర్తి రుద్రమ నాయుడు

**యాడికి మార్చి18 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గత రెండు మాసాల క్రితం సభ్యత్వం చేయించుకున్న వారి కార్డులు,



బ్యాడ్జీలు (తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు) ఆయా వార్డుల బూతు ఏజెంట్లకు, తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాలతో అందజేసినట్లు టీడీపీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత కార్డు వల్ల ప్రమాద బీమా రూ. 4 లక్షలు వర్తిస్తుందని, సభ్యత్వ నమోదు ఆన్ లైన్ లో చేసుకోవడానికి మరో రెండు నెలల గడువు పొడిగించినట్లు రుద్రమ నాయుడు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గోర్తి రుద్రమ నాయుడు, వెలిగండ్ల ఆదినారాయణ, తాంద్ర విక్రమ్,మహ్మద్ రఫీ, పామిశెట్టి గోపి, నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠారెడ్డి, హాజీ పీరా, ఫైబర్ నెట్ చందు, చాంద్ బాషా, పూల తోట చంద్ర తదితరులు పాల్గొనడం జరిగింది.

## సైబర్ నేరగాళ్లపట్ల
# అప్రమత్తంగా ఉండండి

### సిఐడి అడిషనల్ ఎస్పీ ఆదేశాలతో కాలేజీ విద్యార్థులకు అవగాహన కల్పించిన సిఐడి అధికారులు

**రావులపాలెం మార్చి 18 సూర్య న్యూస్ :** సైబర్ నేరగాళ్లు అపరిచితులు పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐడి అధికారులు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రావులపాలెం జూనియర్ డిగ్రీ కళాశాల వద్ద కాలేజీ విద్యార్థులకు అష్మఫేర్విన్ అడిషనల్ ఎస్పీ సీఐడీ వారి ఉత్తర్వుల మేరకు సిఐడి ఇన్స్పెక్టర్లు కె స్వామి, జే రత్న ప్రసాద్,బి వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల పై జరుగుతున్న. అగాహిత్యలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ సీఐడీ డాక్టర్ రవిశంకర్ అయ్యర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. మహిళల భద్రత వారికున్న హక్కులు చట్టాల ప్రస్తుతం కొత్తగా వచ్చిన చట్టాలు కోసం వివరించారు. సైబర్ నేరాల. నియంత్రణ వాటిపై అప్రమత్తం తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా





మహిళా విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఫోన్ కాల్స్ వచ్చినప్పుడు అవతలవారు మీ ఓటిపి చెప్పమన్నప్పుడు ఎట్టి పరిస్థితిలో చెప్పకూడద న్నారు. ఏమాత్రం ఆపద అనిపించిన పోలీసులకు సమాచారం అందించాలన్నా రు. మీరు ఈ వయసులో తీసుకుంటున్న నిర్ణయాలు మీ భవిష్యత్తుపై ఆధారపడి ఉంటాయని, ఏమాత్రం తప్పుడు అడుగు వేసిన భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు కాలేజి సిబ్బంది పాల్గొన్నారు.

# నాటు సారా నిర్మూలనపై నవోదయ 2.0 కార్యక్రమం

**పులివెందుల మార్చి 18 సూర్య న్యూస్:** పట్టణంలోని స్థానిక నగరిగుట్టలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నవోదయ 2.0 నాటు సారా నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. సారాపై ప్రజల్లో అవగాహన కలిగించి రాష్ట్రంలో నాటు సారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందని నాటు సారాయి అమ్ముట, తయారు చేయుట, రవాణా చేయుట, కలిగినవుండుట చట్టరీత్యా నేరమని ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి అన్నారు. అనంతరం పట్టణ సీఐ మాట్లాడుతూ నాటు సారా తయారుచేసిన, అమ్మకం జరిపిన వారికి 8 సం?రాలు జైలు శిక్షతోపాటు రూ. 5 లక్షల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. నాటు సారా వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. నాటుసారాయి అపరిశుభ్రంగా, అశాస్త్రీయ నాటు పద్ధతిలో తయారు చేయడంవల్ల నాటు సారాయి నందు ఎక్కువ మోతాదులో విషపూరిత రసాయనాలు ఉండటం వలన, అనేక




దుష్ప్రభావాలకు లోనవుతారని అన్నారు. నాటు సారా వల్ల కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అవడం, పౌష్టికాహార లోపం, పేదరికం, నిరక్షరాస్యత, నేర ప్రవృత్తి, అసాంఘిక కార్యకలాపాలు, డ్రగ్స్ తీసుకోవడం, యాక్సిడెంట్, చిన్న వయసులో మరణం సంభవించడం, ఆర్థికంగా సంపాదన వృధా, పిల్లల విద్యకు వ్యయం చేయలేకపోవడం, ఇలా తాగువారి ఆరోగ్యం క్రమంగా క్షీణించడంతో పాటు వారి కుటుంబాలు సామాజికంగా, ఆర్థికంగా దెబ్బతింటాయని అన్నారు. నాటు సారా మానేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్.జయరాజ్, ఎక్స్చేంజ్ సూపర్డెంట్ ఎస్. రవికుమార్, ఈ.ఎస్.టి.ఎస్. జి.విశ్వనాథ్ రెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ వెంకటసుబ్బారెడ్డి, అర్బన్ సీఐ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ రాముడు, కౌన్సిలర్ మల్లికార్జున, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.